# శుభోదయం!
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM
అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 56, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) బుధవారం -14 - మే - 2025


## 'ఆపరేషన్ సిందూర్'పై 70 దేశాలకు భారత్ బ్రీఫింగ్

70 దేశాల దౌత్యాధికారులకు రక్షణ నిఘా సంస్థ డీజీ వివరణ





లక్ష్యాల ఎంపిక, భారత సైనిక సామర్థ్యం, తప్పుడు ప్రచార ఖండనపై స్పష్టత

కేంద్ర మంత్రివర్గం, పార్లమెంటరీ కమిటీకి కూడా ఆపరేషన్ వివరాలు

## ఢిల్లీలో రూ. 3 కోట్లతో మేఘమథనం

కాలుష్య భూతంపై 'వారుణాస్త్రం'!..

కాలుష్య రక్కసిని సంహరించడానికి వరుణుడినే ఓ అస్త్రంగా సంధించబోతోంది



ఢిల్లీ నగరం కాలుష్య భూతంతో పోరాటానికి సిద్ధమవుతోంది

ఒక్కో ప్రయోగం వ్యవధి గంట నుంచి గంటన్నర

### అమెరికాకు భారత్ ఝలక్..

## అగ్రరాజ్యం వస్తువులపై అధిక టారిఫ్

అమెరికా వస్తువులపై ప్రతీకార సుంకాలకు భారత్ నిర్ణయం



భారత ఉక్కు, అల్యూమినియంపై సుంకాలకు ప్రతిచర్య

డబ్ల్యూటీఓకు అధికారికంగా తెలిపిన భారత్

కొన్ని అమెరికా వస్తువులకు రాయితీల రద్దు, సుంకాల పెంపు



## పాక్ ను ఎలుకతో పోల్చిన పవన్ కల్యాణ్..

- పాక్ ను ఎలుకతో, భారత్ ను శేషనాగుతో ఆయన పోల్చారు
- తమిళ కవి తిరువళ్లువార్ రచించిన తిరుక్కురల్ గ్రంథంలోని పద్యాన్ని పవన్ తన ట్వీట్ లో ప్రస్తావించారు
- 'ఎలుకలన్నీ జేరి సముద్రము వలే ఘోషించినప్పటికీ ఏమి హాని జరుగుతుంది..?
- శేషనాగు ఒక్క హుంకారం చేయగానే అవన్నీ నశిస్తాయి"

## దేశంలో ఎక్కడా లేని పథకం రాజీవ్ యువ వికాసం స్కీమ్



- తెలంగాణ రాష్ట్ర యువత నిరాశా నిస్పృహల్లో 10 సంవత్సరాలు గడిపింది
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 52,000 మందికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చాం

హైదరాబాద్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు నియోజకవర్గంలో గల బయ్యారం టేకులపల్లి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువకులు వాళ్ల కాళ్ళ మీద వాళ్ళు నిలబడేందుకు స్వయం ఉపాధితో ఎదగడానికి రాజీవ్ యువ వికాసం వరం లాంటిది అన్నారు. భారతదేశంలో ఇలాంటి పథకం ఎక్కడా లేదన్నారు. 10 ఏళ్లు పాలించిన టీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎలాంటి భృతి కల్పించలేదనీ ఆరోపించారు. ఇక, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవంతో.. తెలంగాణ రాష్ట్ర యువత నిరాశా నిస్పృహల్లో 10 సంవత్సరాలు గడిపిందనీ మిగతా.. 2లో

## రాష్ట్రానికి వచ్చేందుకు 91 పెద్ద కంపెనీలు సిద్ధంగా ఉన్నాయి

- పరిశ్రమలకు రెడ్ కార్పెట్... ప్రతి సంస్థకు ఒక నోడల్ అధికారి
- నారా లోకేశ్ వినూత్న నిర్ణయం
- వచ్చే ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలు



అమరావతి: రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఊతమిచ్చేందుకు ఏపీ ప్రభుత్వం నడుం బిగించింది. నూతన పరిశ్రమల స్థాపనకు ముందుకొస్తున్న సంస్థలకు సత్వర అనుమతులు, పూర్తిస్థాయి సహకారం అందించాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో రూ.91,839 కోట్ల పెట్టుబడితో, 1,41,407 ఉద్యోగాలను కల్పించేందుకు సుమారు 91 దిగ్గజ సంస్థలు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. ఆ కంపెనీలకు అవసరమైన చేయూత అందించడంపై మిగతా.. 2లో



## కేటీఆర్‌కు నాయకత్వ బాధ్యతలపై హరీశ్ రావు కీలక వ్యాఖ్యలు

- బీఆర్ఎస్‌లో విభేదాలు లేవు
- కేటీఆర్‌కు పార్టీ బాధ్యతలు ఇస్తే స్వాగతిస్తానన్న మాజీ మంత్రి
- కేసీఆర్ ఆదేశాలకు కట్టుబడి ఉంటానని స్పష్టీకరణ
- కాంగ్రెస్ హామీల వైఫల్యంపై తీవ్ర విమర్శలు

# ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన విధానం

### మన డ్రోన్లు శత్రువులను మట్టికరిపించిన వేళ ఆ నినాదం మార్మోగింది

- పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌లో జవాన్లను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగం
- ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని భారత సైన్యం ప్రతినబూనిందని వెల్లడి
- భారత్ మాతాకీ జై' నినాదం శత్రువులను వణికిస్తోందని వ్యాఖ్య
- ఆపరేషన్ సిందూర్' ద్వారా ప్రపంచానికి భారత పరాక్రమం తెలిసిందన్న ప్రధాని



ఆదంపూర్: భారత్ మాతాకీ జై.. ఇది దేశ ప్రజల నినాదం అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. యుద్ధ రంగంలో సైనికులు భారత్ మాతాకీ జై అంటే.. శత్రువు వెన్నులో వణుకు పుట్టడం ఖాయమన్నారు ప్రధాని మోదీ. ఆపరేషన్ సిందూర్ తరువాత మంగళవారం ప్రధానమంత్రి 'నరేంద్ర మోదీ' పంజాబ్‌లోని అదంపూర్ ఎయిర్‌బేస్‌కు వెళ్లారు. అక్కడ వాయుసేన సేవలను ఉద్దేశించి ప్రసంగించారు.

పాకిస్తాన్‌కు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ తన సత్తా చూపించిందని అన్నారు. భారత్ మాతాకీ జై.. ఇది దేశ ప్రజల నినాదం అని అన్నారు. యుద్ధ రంగంలో మన సైనికులు చరిత్ర సృష్టించారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ అనేది ప్రపంచమంతా మార్మోగిందని, ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన విధానమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

### నా జీవితం ధన్యమైంది

'దేశ ప్రజలంతా సైన్యానికి అండగా నిలబడ్డారు. భారత్ శక్తి సామర్థ్యాలు చూసి నా జీవితం ధన్యమైంది. మన సైన్యం సామర్థ్యం భావి తరాలకు స్ఫూర్తిదాయకం. వీర సైనికులందరికీ నా సెల్యూట్. ఆపరేషన్ సిందూర్ నినాదం ప్రపంచమంతా మారుమ్రోగింది. సైన్యం దేశ ఆత్మ విశ్వాసం మిగతా.. 2లో

## గిరిజన ప్రాంతాల్లో ఎస్టీ రిజర్వేషన్లపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

జీవో నెం.3 ను పునరుద్ధరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్ష

ఏజెన్సీ ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో గిరిజనుల హక్కులకే కట్టుబడి ఉన్నామని వెల్లడి



అమరావతి: ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. న్యాయ సమీక్షలో రద్దయిన జీవో నెం.3ను పునరుద్ధరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకు వంద శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉన్న అవకాశాలు, చట్టపరంగా ఉన్న వివిధ అనుకూలతలు, అడ్డంకులపై చర్చించారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, మార్గదర్శకాలు మిగతా.. 2లో



## వీర జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి రూ.25 లక్షల ఆర్థిక సాయం: వైఎస్ జగన్

- వీర జవాన్ మురళీ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన జగన్
- మురళీ నాయక్ చేసిన త్యాగానికి దేశం రుణపడి ఉంటుందన్న జగన్
- మురళీ నాయక్ కుటుంబానికి తమ పార్టీ అండగా ఉంటుందన్న వైసీపీ

### ఈ నెల 18న మరో కీలక ప్రయోగానికి

# సిద్ధమవుతున్న ఇస్రో


- పీఎస్ఎల్వీ-సీ61 ప్రయోగానికి రెడీ అవుతున్న ఇస్రో
- రీశాట్-1బీ శాటిలైట్ ను కక్ష్యలో ప్రవేశపెట్టనున్న ఇస్రో
- సైనిక దళాలకు వ్యూహాత్మకంగా ఉపయోగపడనున్న రీశాట్-1బీ



ఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో కీలక ప్రయోగానికి సన్నద్ధమవుతోంది. తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం (షార్) వేదికగా ఈ నెల 18వ తేదీ ఉదయం 6.59 గంటలకు పీఎస్ఎల్వీ-సీ61 వాహకనౌకను ప్రయోగించనున్నారు. షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి జరగనున్న ఈ ప్రయోగం ద్వారా, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్న భూ పరిశీలన ఉపగ్రహం 'రీశాట్-1బీ'ని నిర్దేశిత కక్ష్యలో ప్రవేశపెట్టనున్నారు. మిగతా.. 2లో

## ఏపీ సైనిక్ స్కూళ్లలో తెలంగాణ వారికి అవకాశం కల్పించాలి

- తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసే వరకు ఏపీలో స్థానికత కల్పించాలని డిమాండ్
- దేశంలోని అనేక రాష్ట్రాల్లో సైనిక్ స్కూళ్లు ఉన్నాయన్న మంత్రి
- తెలంగాణలోనూ తక్షణమే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి



- కిషన్ రెడ్డి, బండి సంజయ్ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి

శుభోదయం
బుధవారం - 14 - మే - 2025

అమెరికాకు భారత్ ఝలక్..

# అగ్రరాజ్యం వస్తువులపై అధిక టారిఫ్

ఢిల్లీ: అమెరికా నుంచి దిగుమతి అయ్యే కొన్ని ప్రత్యేక వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించేందుకు భారత్ సిద్ధమైంది. ఈ మేరకు తమ నిర్ణయాన్ని ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) దృష్టికి తీసుకెళ్లింది. భారత ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై అమెరికా విధించిన అధిక సుంకాలపై ప్రతిస్పందిస్తూ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొన్ని ఎంపిక చేసిన అమెరికా ఉత్పత్తులకు ఇప్పటివరకు కల్పిస్తున్న రాయితీలను ఉపసంహరించుకోవడంతో పాటు, వాటిపై దిగుమతి సుంకాలను గణనీయంగా పెంచనున్నట్లు భారత్ డబ్ల్యూటీఓకు సమర్పించిన నివేదికలో పేర్కొంది. అమెరికా తీసుకున్న ఏకపక్ష వాణిజ్య నిర్ణయాల వల్ల సుమారు 7.6 బిలియన్ డాలర్ల విలువైన భారతీయ ఎగుమతులపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతోందని భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. అగ్రరాజ్యం అనుసరిస్తున్న ఈ రక్షణాత్మక ధోరణులను భారత్ గతంలోనే తప్పుబట్టిన విషయం తెలిసిందే. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడయ్యాక పలు దేశాల నుంచి దిగుమతి అయ్యే ఉత్పత్తులపై భారీగా సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ప్రపంచంలోనే ముడి ఉక్కు ఉత్పత్తిలో రెండో అతిపెద్ద దేశంగా ఉన్న భారత్‌పై కూడా ఈ సుంకాల ప్రభావం గణనీయంగా పడింది. ఈ నేపథ్యంలో, భారత్ తమ వాణిజ్య ప్రయోజనాలను కాపాడుకునేందుకు డబ్ల్యూటీఓ వేదికగా ఈ అంశాన్ని బలంగా ప్రస్తావిస్తోంది. భారత్, అమెరికాల మధ్య నూతన వాణిజ్య ఒప్పందం కుదిరేందుకు చర్చలు తుది దశకు చేరుకున్నాయని వార్తలు వస్తున్న తరుణంలో ఈ తాజా పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అమెరికాతో వాణిజ్య లోటును తగ్గించేందుకు భారత్ ఈ ఒప్పందంలో భాగంగా పలు కీలక రాయితీలు కల్పించేందుకు సుముఖత వ్యక్తం చేసిందని గతంలో కథనాలు వెలువడ్డాయి. అయితే, ప్రస్తుత ప్రతీకార చర్యల నిర్ణయం ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

# ఫ్రీగా విమానం వస్తుంటే వదులుకోవడానికి తెలివితక్కువ వాడినా?

ఇంటర్నెట్‌డెస్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు ఖతార్ పాలకులు విలాసవంతమైన విమానాన్ని బహుమతి ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ గిఫ్ట్ అందుకోనుండటంపై ట్రంప్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి బహుమతిని అంగీకరించకపోవడం మూర్ఖత్వమే అవుతుందన్నారు. వైట్‌హౌస్ వద్ద ఈ బహుమతికి సంబంధించి విలేకరులు అడిగిన ప్రశ్నలకు ట్రంప్ బదులిచ్చారు. ఈ విమానం అందుకోవడం అన్నది గొప్ప విషయంగా ట్రంప్ అభివర్ణించారు. అయితే, ఈ గిఫ్ట్ ద్వారా ఖతార్ రాయల్ ఫ్యామిలీ ఏమైనా లబ్ధి పొందనుందా? భద్రతాపరమైన సమస్యలు తలెత్తుతాయా? అనే విషయాలను ఆయన కొట్టిపారేశారు. 'నేను ఇలాంటి ఆఫర్‌ను ఎప్పటికీ తిరస్కరించను. ఉచితంగా ఖరీదైన విమానాన్ని ఇస్తున్నప్పుడు వద్దనడానికి నేను ఏమైనా తెలివితక్కువ వాడినా?' అని పేర్కొన్నారు. ఇక, అధ్యక్ష కాలం ముగిసిన తర్వాత ఈ విమానాన్ని వ్యక్తిగతంగా ఉపయోగించుకుంటారా? అని ఒక విలేకరి ప్రశ్నించారు. దీనిపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తంచేశారు. 'వారు ఫ్రీగా జెట్ విమానం ఇస్తుంటే లేదు లేదు. నాకు ఫ్రీగా వద్దు. దీనికి మీకు 1 బిలియన్ డాలర్లు లేదా 400 మిలియన్ డాలర్లు చెల్లిస్తానని చెప్పాలా' అని ట్రంప్ ఘాటుగా బదులిచ్చారు. అనంతరం ఈ విమానాన్ని భవిష్యత్తులో అధ్యక్ష లైబ్రరీకి ప్రదర్శనకు విరాళంగా ఇస్తామన్నారు.

భారత్-పాక్ అణుయుద్ధాన్ని మేమే ఆపాం: ట్రంప్

ఈ వారంలో ట్రంప్ మధ్యప్రాచ్యంలో పర్యటించనున్నారు. ఈక్రమంలో ఖతార్ పాలక కుటుంబం నుంచి విలాసవంతమైన 747-8 జంబో జెట్ విమానం బహుమతిగా వచ్చింది. దీన్ని ట్రంప్ స్వీకరించారు. అమెరికా అధికారులు దీనికి అధ్యక్ష విమానానికి (ఎయిర్‌ఫోర్స్ వన్) తగ్గట్టుగా కొన్ని హంగులు సమకూర్చనున్నారు. 2029 జనవరిలో పదవీవిరమణ చేసేవరకు ఈ విమానాన్ని ట్రంప్ 'ఎయిర్‌ఫోర్స్ వన్'కు కొత్త వెర్షన్‌గా ఉపయోగించాలని ప్రణాళికలు చేస్తున్నారు. అయితే, ఈ ప్రణాళికపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ట్రంప్ ఈ ఖరీదైన బహుమతిని స్వీకరించడంతో పాటు దాన్ని ఎయిర్‌ఫోర్స్ వన్‌గా వినియోగించాలనుకోవడం జాతీయ భద్రతాపరమైన ప్రశ్నలను లేవనెత్తుతుందని పలువురు డెమోక్రట్లు పేర్కొన్నారు.

# లుంగీలో పారిపోయిన మాజీ అధ్యక్షుడు..!

బంగ్లాదేశ్: బంగ్లాదేశ్ లో మాజీ ప్రధాని షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వం కుప్పకూలిన తర్వాత ఆ పార్టీ నేతలు దారుణ పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే హసీనా దేశం విడిచి భారత్‌లో తలదాచుకున్న సంగతి తెలిసిందే. మిగతా నాయకులు తాత్కాలిక ప్రభుత్వంలో అనేక కేసుల్లో చిక్కుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో మాజీ అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ హమీద్ తాజాగా దేశం విడిచి పారిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఆయన థాయ్‌లాండ్ విమానం ఎక్కినట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. అవామీ లీగ్ విద్యార్థి విభాగం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన హమీద్ తొలుత ఎంపీగా ఎన్నికయ్యారు. 2013 నుంచి 2023 మధ్య హసీనా ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో రెండు సార్లు అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. అయితే, గతేడాది ఆగస్టులో విద్యార్థుల ఉద్యమం హింసాత్మకంగా మారి హసీనా ప్రభుత్వం కూలిపోయిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం అవామీ లీగ్ హయాంలో ఆందోళనకారులపై దాడులు, హత్యల ఆరోపణలపై దర్యాప్తు మొదలైంది. ఈ క్రమంలోనే ఈ ఏడాది జనవరిలో మాజీ అధ్యక్షుడు హమీద్‌పై హత్య కేసు నమోదైంది. అప్పటి నుంచి అజ్ఞాతంలో ఉన్న 81 ఏళ్ల హమీద్ గతవారం ఢాకా అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి థాయ్ ఎయిర్‌వేస్ విమానం ఎక్కినట్లు కథనాలు వచ్చాయి. ఆయన వెంట సోదరుడు, బావ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఎయిర్‌పోర్టులో ఆయన దృశ్యాలు బయటకు వచ్చాయి. తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో లుంగీలో ఉన్న హమీద్ విమానాశ్రయానికి వచ్చినట్లుగా అందులో ఉంది. దీంతో యూనస్ ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసింది. ఇప్పటికే కొంతమంది పోలీసు అధికారులను సస్పెండ్ చేశారు. మరికొందరిని బదిలీ చేసినట్లు తెలుస్తోంది. కాగా.. ఆయన వైద్య చికిత్స నిమిత్తం థాయ్ వెళ్లినట్లు కుటుంబసభ్యులు చెబుతున్నారు. అయితే, విచారణ నుంచి తప్పించుకునేందుకే దేశం విడిచి పారిపోయినట్లు రాజకీయ ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా.. అవామీ లీగ్ పార్టీని నిషేధిస్తూ బంగ్లాదేశ్ ప్రభుత్వం సోమవారం గెజిట్ నోటిఫికేషన్ జారీచేసింది. అవామీ పార్టీ, దాని నాయకులపై ప్రత్యేక ట్రైబ్యునల్ విచారణ పూర్తయ్యేవరకు నిషేధం కొనసాగుతుందని తెలిపింది.

# ఢిల్లీలో రూ. 3 కోట్లతో మేఘమథనం

## కాలుష్య భూతంపై 'వారుణాస్త్రం'!..

ఢిల్లీ: చినుకు కోసం మేఘాలను చిలకబోతోంది దేశ రాజధాని ఢిల్లీ నగరం. కాలుష్య రక్కసిని సంహరించడానికి వరుణుడినే ఓ అస్త్రంగా సంధించబోతోంది. సాంకేతిక పరిజ్ఞానం దన్నుతో ఢిల్లీ నగరం కాలుష్య భూతంతో పోరాటానికి సిద్ధమవుతోంది. ఢిల్లీలో ఈ నెలాఖరు నుంచి ఐదు ప్రదేశాల్లో మేఘమథనం ట్రయల్స్ నిర్వహించనున్నారు. మేఘాలు, తేమ ఆధారంగా ఆ ఐదు ప్రాంతాలను అప్పటికప్పుడు నిర్ణయిస్తారు. సరైన తేమ ఉంటేనే మేఘాలు వర్షిస్తాయి. అందుకే అనువైన మేఘాలు, సరిపోను తేమ వంటి అంశాలను గమనించి ఆ ఐదు ప్రదేశాలను ఎంపిక చేయనున్నారు. భద్రతా కారణాల రీత్యా లుట్యెన్స్ ఢిల్లీ, ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రాంతాలను మేఘమథనం నుంచి మినహాయించినట్టు అధికార వర్గాలు తెలిపాయి. కాన్పూర్ ఐఐటీ సాంకేతిక సహకారంతో ఢిల్లీ శివార్లలో అమలయ్యే ఈ ప్రాజెక్టు వ్యయం రూ.3.21 కోట్లు. 100 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో కృత్రిమ వర్షం తొలి ట్రయల్ నిర్వహిస్తారు. ఒక్కో ప్రయోగం వ్యవధి గంట నుంచి గంటన్నర. వేర్వేరు రోజుల్లో జరపనున్న ఈ మేఘమథనం కోసం 13 కేంద్ర, రాష్ట్ర (ఢిల్లీ) ప్రభుత్వ సంస్థల నుంచి లాంఛనపరమైన అనుమతులు లభించాల్సివుంది. ఢిల్లీలో కృత్రిమ వాన కురిపించాలనే ప్రతిపాదనలు తెరపైకి రావడం ఇదే తొలిసారి కాదు. గతంలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం 2023 శీతాకాలంలో ఈ ప్రతిపాదనను ప్రకటించింది. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేవంటూ ఆ కార్యక్రమాన్ని అప్పట్లో అది విరమించుకుంది. నిరుడు శీతాకాలంలోనూ మేఘమథనం కోసం 'ఆప్' సర్కారు పాకులాడింది. కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వలేదంటూ ఆ ప్రయత్నం నుంచి మరోమారు వెనక్కు తగ్గింది. ఈ ప్రయోగంలో వర్షించడానికి అనుకూలమైన, సరిపోను తేమ గల మేఘాల కోసం శాస్త్రవేత్తలు అన్వేషిస్తారు. వాటిని గుర్తించాక సిల్వర్ అయోడైడ్, సోడియం క్లోరైడ్ (ఉప్పు), డ్రై ఐస్ (ఘనీకృత కార్బన్ డై ఆక్సైడ్) వంటి రసాయన పదార్థాలను విమానంలో తీసుకెళ్లి ఆ మేఘాలపై చల్లుతారు. అలా మేఘాలు వర్షిస్తాయి. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి, గాలి నాణ్యతను మెరుగుపరచడానికి పలు దేశాల్లో ఇలాంటి 'స్వల్పకాలిక' ప్రయోగాలు చేస్తున్నారు. అయితే వీటితో ఉపయోగమెంత అనేది ఓ చర్చనీయాశంగానే మిగిలింది!

# పాక్ ను ఎలుకతో పోల్చిన పవన్ కల్యాణ్..

అమరావతి: భారత్, పాక్ ల మధ్య మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంపై సోషల్ మీడియాలో విమర్శలు వ్యక్తమవుతున్న వేళ ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఓ ఆసక్తికర ట్వీట్ చేశారు. పాక్ ను ఎలుకతో, భారత్ ను శేషనాగుతో ఆయన పోల్చారు. పాకిస్థాన్ వక్రబుద్ధిని తిరువళ్లువార్ తిరుక్కురల్ లోని ఓ పద్యంతో విమర్శించారు. తమిళ కవి తిరువళ్లువార్ రచించిన తిరుక్కురల్ గ్రంథంలోని పద్యాన్ని పవన్ తన ట్వీట్ లో ప్రస్తావించారు. "ఎలుకలన్నీ జేరి సముద్రము వలే ఘోషించినప్పటికీ ఏమి హాని జరుగుతుంది..? శేషనాగు ఒక్క హుంకారం చేయగానే అవన్నీ నశిస్తాయి" అని చెప్పారు. తన ట్వీట్ లో ఎస్ 400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థకు సంబంధించిన ఫొటోను జతచేశారు. ఈ ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# ఏపీ సైనిక్ స్కూళ్లలో తెలంగాణ వారికి అవకాశం కల్పించాలి

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో నూతన సైనిక్ స్కూల్ నెలకొల్పే వరకు, ఆంధ్రప్రదేశ్‌లోని సైనిక్ స్కూళ్లలో తెలంగాణ విద్యార్థులకు స్థానిక హోదా కల్పించాలని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షకు హాజరైన సుమారు 20 వేల మంది తెలంగాణ విద్యార్థులు నిరాశకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో సైనిక్ స్కూళ్లు ఉన్నాయని గుర్తు చేస్తూ, తెలంగాణలో కూడా వీలైనంత త్వరగా ఒక సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు ప్రత్యేకంగా సైనిక్ స్కూల్ లేకపోవడం వల్ల ఇక్కడి విద్యార్థులు అవకాశాలు కోల్పోతున్నారని అన్నారు. ఈ పరిస్థితి విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తక్షణమే జోక్యం చేసుకుని, తెలంగాణ విద్యార్థులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వారి జోక్యంతో సమస్య పరిష్కారమై, విద్యార్థుల ఆందోళన తొలగిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన విధానం

మొదటి పేజి తరువాయి

సైన్యం దేశ ఆత్మ విశ్వాసం పెంచింది. ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన సిద్ధాంతం. అక్క చెల్లెల సిందూరం తుడిచినవారిని నాశనం చేశాం' అని మోదీ సైన్యాన్ని కొనియాడారు.

వచ్చేది వినాశనమే పాక్ కు నిద్ర పట్టనివ్వను

'గురిచూసి కొట్టిన దెబ్బతో.. శత్రు స్థావరాలు మట్టిలో కలిశాయి. వారు వెనుక నుంచి దాడి చేస్తే.. మీరు ముందు నిలబడి ధైర్యంగా దాడిచేశారు. పాకిస్తాన్ డ్రోన్స్, యూవీఏలు, ఎయిర్‌క్రాఫ్ట్‌లు మన రక్షణ వ్యవస్థ ముందు నిలబడలేకపోయాయి. పాక్ శత్రువులు పౌరులను అడ్డుపెట్టుకుని దాడులకు పాల్పడింది. కానీ మీరు మాత్రం పౌరులకు ఎలాంటి నష్టం కలగకుండా శత్రువును దెబ్బకొట్టారు. అణు బ్లాక్ మెయిల్‌ను భారత్ ఎప్పటికీ సహించదు. మళ్ళీ ఉగ్రదాడి జరిగితే.. భారత్ కచ్చితంగా సమాధానం ఇస్తుంది. ప్రతి కుటుంబం మీకు రుణపడి ఉంటుంది' అని మోదీ పేర్కొన్నారు.

ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు భారత సైన్యం కృతనిశ్చయంతో ఉందని, ఈ విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. మన డ్రోన్లు, క్షిపణులు శత్రువులను మట్టికరిపించిన వేళ 'భారత్ మాతాకీ జై' నినాదం వారి చెవుల్లో మార్మోగిందని అన్నారు. భారత సైన్యం కనబరిచిన అసామాన్య ధైర్యసాహసాలను ప్రశంసిస్తూ,



ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయాలని మన సేనలు ప్రతిన బూనాయని తెలిపారు. "మన సైన్యం కనబరిచిన శక్తిసామర్థ్యాలకు ఎన్ని ప్రశంసలు చేసినా తక్కువే. అణ్వస్త్రాల ద్వారా బ్లాక్‌మెయిల్ చేసే ప్రయత్నాలను మన సైన్యం అపహాస్యం చేసింది. భారత శక్తిసామర్థ్యాలు చూసి నా జీవితం ధన్యమైంది" అని ఆయన పేర్కొన్నారు. యుద్ధక్షేత్రంలో కూడా 'భారత్ మాతాకీ జై' నినాదాలు మార్మోగాయని, ఆకాశం నుంచి పాతాళం వరకు ఈ నినాదం ప్రతిధ్వనించిందని అన్నారు. ఈ పవిత్ర భూమి నుంచి వీర సైనికులందరికీ సెల్యూట్ చేస్తున్నానని ప్రధాని అన్నారు."మీ పరాక్రమంతో 'ఆపరేషన్ సిందూర్' నినాదం ప్రపంచమంతా మార్మోగుతోంది. ప్రతి భారతీయుడు సైన్యానికి అండగా నిలబడ్డాడు. భారత సేనలకు యావత్ దేశం కృతజ్ఞతలు తెలియజేస్తోంది" అని మోదీ ప్రశంసించారు. ధర్మసంస్థాపన కోసం ఆయుధం ధరించడం మన సంప్రదాయమని, అదే మన విధానమని ఆయన ఉద్ఘాటించారు. దేశ భద్రత విషయంలో, ముఖ్యంగా మహిళల గౌరవం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ప్రధాని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. "మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచిన దుర్మార్గులను, వారి నట్టింట్లోకి చొరబడి మరీ నాశనం చేశాం" అని ఆయన ఉద్వేగపూరితంగా ప్రసంగించారు.

కేటీఆర్‌కు నాయకత్వ బాధ్యతలపై

# హరీశ్ రావు కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్: బీఆర్ఎస్‌లో అంతర్గత విభేదాలున్నాయంటూ వస్తున్న ఊహాగానాలకు ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తెరదించారు. పార్టీలో ఎలాంటి వర్గపోరు లేదని స్పష్టం చేస్తూనే, కేటీఆర్ కు పార్టీ బాధ్యతలు అప్పగించడంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇవాళ హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీలో తనకు, కేటీఆర్‌కు మధ్య విభేదాలున్నాయన్న ప్రచారాన్ని హరీశ్ రావు కొట్టిపారేశారు. ఒకవేళ కేటీఆర్‌కు పార్టీ బాధ్యతలు అప్పగిస్తే తాను తప్పకుండా స్వాగతిస్తానని ఆయన స్పష్టం చేశారు. పార్టీ అధినేత కేసీఆర్ తీసుకునే ప్రతి నిర్ణయాన్ని తాను గౌరవిస్తానని, ఆయన ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటిస్తానని తెలిపారు. "కేసీఆర్‌కు నేను రాముడికి హనుమంతుడిలా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను. కేసీఆర్ మాటే నా బాట. ఎలాంటి పరిస్థితుల్లోనూ ఆ గీత దాటే ప్రసక్తి లేదు" అని హరీశ్ రావు స్పష్టం చేశారు. పార్టీలో ఎలాంటి వర్గ విభేదాలు లేవని, అందరం కేసీఆర్ నాయకత్వంలోనే కలిసికట్టుగా పనిచేస్తామని ఆయన తెలిపారు. గతంలోనూ ఈ అంశంపై చాలాసార్లు స్పష్టతనిచ్చానని గుర్తు చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో మోసపోయామని ప్రజలు గ్రహించారని, తిరిగి కేసీఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలను ప్రస్తుత ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలంతా బీఆర్ఎస్ వైపే చూస్తున్నారని, కాంగ్రెస్ పాలన పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

# ఏపీ భవన్‌లో ఆక్రమణల తొలగింపు ప్రక్రియ నిలిపివేత

అమరావతి: దేశ రాజధాని ఢిల్లీలోని ఏపీ భవన్ ప్రాంగణంలో ఆక్రమణల తొలగింపు అంశంపై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. 0.37 ఎకరాల్లో ఆక్రమణలను గుర్తించిన అధికారులు... అందులో రెండు ప్రార్థనా మందిరాలు ఉన్నాయని తెలిపారు. వాటిని తొలగించాల్సి ఉందని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అయితే, ప్రార్థనా మందిరాల తొలగింపుపై సంయమనం పాటించాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. ఇది ప్రజల మనోభావాలు దెబ్బతినే అంశం కనుక ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ విషయంలో ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని అధికారులతో చెప్పారు. ముఖ్యమంత్రి సూచన మేరకు ఆక్రమణల తొలగింపు ప్రక్రియను అధికారులు నిలిపివేశారు.

ఈ నెల 18న మరో కీలక ప్రయోగానికి

# సిద్ధమవుతున్న ఇస్రో

మొదటి పేజి తరువాయి



నిర్దేశిత కక్ష్యలో ప్రవేశపెట్టనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను శాస్త్రవేత్తలు చురుగ్గా పూర్తి చేస్తున్నారు. ఈ రీశాట్-1బీ ఉపగ్రహంలో అమర్చిన సీ-బ్యాండ్ సింథటిక్ అపార్చర్ రాడార్ (సార్) దీని ప్రధాన ప్రత్యేకత. ఈ రాడార్ సాయంతో పగలు లేదా రాత్రి అనే తేడా లేకుండా, ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా భూ ఉపరితలాన్ని అత్యంత స్పష్టతతో కూడిన (హై-రిజల్యూషన్) చిత్రాలను తీయగలదు. ప్రస్తుతం భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, ఈ ఉపగ్రహం అందించే సమాచారం భారత సైనిక దళాలకు అత్యంత వ్యూహాత్మకంగా ఉపయోగపడనుంది. దేశ భద్రత, ముఖ్యంగా సైనిక అవసరాలకు అవసరమైన సమగ్ర సమాచారాన్ని అందించడంలో రీశాట్-1బీ కీలక పాత్ర పోషించనుంది. ఉగ్రవాదుల స్థావరాలు, వారి కదలికలను పసిగట్టడంతో పాటు, సరిహద్దు ప్రాంతాలలో శత్రు సైన్యాల కార్యకలాపాలను కూడా ఇది నిశితంగా పరిశీలించి, అధిక రిజల్యూషన్ ఛాయాచిత్రాలను అందించగలదు.

గిరిజన ప్రాంతాల్లో ఎస్టీ రిజర్వేషన్లపై

# సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

సుప్రీంకోర్టు ఆదేశాలు, మార్గదర్శకాలు పాటిస్తూనే 2020లో రద్దయిన జీవో నెం.3 పునరుద్ధరణకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. జీవో పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపై గిరిజనులు, గిరిజన సంఘాల నుంచి అభిప్రాయాలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సమీక్ష సందర్భంగా జీవో నెం.3 పునరుద్ధరణపై ప్రస్తుతం ఉన్న మూడు అవకాశాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో గిరిజనుల హక్కులకే కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో చెప్పినట్లు జీవో నెంబర్ 3ను పునరుద్ధరించాలని లేదా అదే స్థాయిలో గిరిజనులకు న్యాయం జరిగేలా ఉండాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో జాతీయ స్థాయిలో రాజ్యాంగ, న్యాయ నిపుణులతో కూడా సంప్రదింపులు జరపాలని ఆదేశించారు.

## దేశంలో ఎక్కడా లేని పథకం రాజీవ్ యువ వికాసం స్కీమ్

మొదటి పేజి తరువాయి

నిస్రోల్లో 10 సంవత్సరాలు గడిపిందనీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఇక, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 52,000 మందికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చామని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. నిరుద్యోగ యువత తలెత్తుకొని బతికడానికి రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకొచ్చాం.. మిగిలిన ఉద్యోగాల కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించాం.. రాజీవ్ యువ వికాస్ పథకానికి సంబంధించి మండల స్థాయిలో ప్రాసెస్ ను ప్రారంభించామని పేర్కొన్నారు. జూన్ 2వ తేదీ వరకు యువజన వికాసం పథకం లబ్ధిదారులకు మంజూరు లెటర్లు అందజేస్తామని వెల్లడించారు. అవగాహన లేని కొందరు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారని మండిపడ్డారు. ఇక, సివిల్ స్కోరుకు రాజీవ్ యువ వికాస్ పథకానికి ఎలాంటి సంబంధం లేదని భట్టి విక్రమార్క అన్నారు.

# వీర జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి రూ.25 లక్షల ఆర్థిక సాయం: వైఎస్ జగన్

శ్రీసత్యసాయి జిల్లా: వీర జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆ పార్టీ తరఫున రూ.25 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. మంగళవారం ఆయన గోరంట్ల మండలం కల్లితండాలో వీర జవాన్ మురళీనాయక్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వీర జవాను మురళీ నాయక్ జీవితం స్ఫూర్తి దాయకం అని.. ఆయన త్యాగానికి ప్రజలంతా రుణపడి ఉండాలన్నారు. జవాను చనిపోతే రూ. 50 లక్షల రూపాయలు ఇచ్చే సంప్రదాయం తమ ప్రభుత్వం ప్రారంభించిందని.. టీడీపీ కూటమి ప్రభుత్వం ఇదే విధానం కొనసాగిస్తోందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున రూ. 25 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని వైఎస్ జగన్ తెలిపారు. దేశం కోసం పోరాడుతూ, మురళీనాయక్ వీరమరణం పొందారని.. మురళీ చేసిన త్యాగానికి దేశం రుణపడి ఉందన్నారు. మురళీ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నా. మురళీ కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుంది" అని వైఎస్ జగన్ అన్నారు.

# 'ఆపరేషన్ సిందూర్'పై 70 దేశాలకు భారత్ బ్రీఫింగ్

ఢిల్లీ: పీఓకే, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన కీలక వివరాలను అంతర్జాతీయ సమాజానికి భారత్ తెలియజేసింది. ఈ ఆపరేషన్ గురించి రక్షణ నిఘా సంస్థ (డీఐఏ) డైరెక్టర్ జనరల్, లెఫ్టినెంట్ జనరల్ డీఎస్ రాణా సుమారు 70 దేశాలకు చెందిన దౌత్యాధికారులకు సమగ్రంగా వివరించారు. ఢిల్లీలోని రక్షణ మంత్రిత్వ శాఖ కార్యాలయంలో ఈ ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో, 'ఆపరేషన్ సిందూర్' కోసం లక్ష్యాలను ఏ విధంగా ఎంపిక చేశారో, ఈ ఆపరేషన్‌లో ప్రదర్శితమైన భారత సైనిక శక్తిసామర్థ్యాలను లెఫ్టినెంట్ జనరల్ డీఎస్ రాణా దౌత్యవేత్తలకు వివరించారు. భారతదేశానికి వ్యతిరేకంగా కొన్ని శక్తులు చేసిన తప్పుడు ప్రచారాన్ని, దాని వల్ల ప్రాంతీయ స్థిరత్వంపై పడే ప్రభావాన్ని ఆయన స్పష్టంగా తెలియజేశారు. అటువంటి తప్పుడు సమాచారాన్ని భారత్ ఏ విధంగా సమర్థవంతంగా ఎదుర్కొందో కూడా ఆయన వివరించారు. మరోవైపు, 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో భవిష్యత్ భద్రతా వ్యూహాలు, సైనిక సన్నద్ధతపై చర్చించేందుకు బుధవారం కేంద్ర మంత్రివర్గం సమావేశం కానుంది. మరోవైపు, ఈ ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలను విదేశాంగ వ్యవహారాల పార్లమెంటరీ స్థాయి సంఘ సభ్యులతో కూడా కేంద్ర ప్రభుత్వం పంచుకోనుంది. మే 19వ తేదీన పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ శశిథరూర్ అధ్యక్షతన జరగనున్న సమావేశంలో విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ 'ఆపరేషన్ సిందూర్' వివరాలను సభ్యులకు వెల్లడించనున్నారు.

# రాష్ట్రానికి వచ్చేందుకు 91 పెద్ద కంపెనీలు సిద్ధంగా ఉన్నాయి

మొదటి పేజి తరువాయి



ఆ కంపెనీలకు అవసరమైన చేయూత అందించడంపై ఇవాళ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి లోకేశ్, రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపుతున్న ప్రతి పెద్ద కంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని స్పష్టం చేశారు. దీనివల్ల అనుమతుల ప్రక్రియ వేగవంతమై, సంస్థలు త్వరితగతిన కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలవుతుందని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. విశాఖపట్నం నగరాన్ని అత్యాధునిక ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఐటీ కంపెనీలకు చెల్లించాల్సిన ప్రోత్సాహకాల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పౌరసేవలను మరింత సులభతరం చేసే దిశగా, 'మన మిత్ర' యాప్‌లో అందుబాటులో ఉన్న 317 సేవలను నెలాఖరు నాటికి 400కు పెంచాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. ధృవపత్రాలకు బ్లాక్‌చెయిన్, క్యూఆర్ కోడ్ సాంకేతికత జోడించాలని, పన్నుల బకాయిల వివరాలను వాట్సాప్ ద్వారా తెలిపేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆర్టీజీఎస్‌లో డేటా పాయింట్లు, కేపీఐలను ఇంటిగ్రేట్ చేసి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమాచారాన్ని రియల్ టైమ్‌లో పొందుపరచాలన్నారు. వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించే వ్యవస్థను పటిష్టం చేయాలని, విశాఖలో జూన్ 9, 10 తేదీల్లో జరిగే ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సుకు విస్తృత ఏర్పాట్లు చేయాలని కోరారు. వివిధ ప్రభుత్వ శాఖల సమాచారాన్ని ఏకీకృతం చేసి, కృత్రిమ మేధ (ఏఐ) జోడించి ఒకే వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తేవాలని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను సరళతరం చేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వానికి సంబంధించిన అన్ని జీవోలు, యాప్‌లను ఒకే వేదికపైకి తెచ్చి, ప్రజలకు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ప్రత్యేక కార్యదర్శి బి.సుందర్, ఈడీబీ సీఈఓ సాయికాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# మన ఖజానా పెరగాలి

## అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం

రాష్ట్ర ఆర్థిక వనరులను గణనీయంగా పెంచేందుకు పటిష్టమైన వ్యూహంతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. నేడు సచివాలయంలో ఆదాయార్జన శాఖలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో, గత మూడు దశాబ్దాల ఆదాయ సరళిని లోతుగా అధ్యయనం చేసి, భవిష్యత్తుకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.1,34,208 కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా నిర్దేశించినట్లు సీఎం తెలిపారు. పన్ను ఎగవేతలను సమర్థవంతంగా అరికట్టేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, కృత్రిమ మేధను (ఏఐ) వినియోగించుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అన్ని శాఖల సమాచారంతో 'డేటా లేక్' ఏర్పాటు చేయాలని, ఏఐ ఆధారిత పన్నుల వ్యవస్థను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. దీని ద్వారా పన్ను చెల్లింపుదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, ఎగవేతలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. బంగారం కొనుగోళ్లలో రాష్ట్రం ముందున్నప్పటికీ, పన్నుల రూపంలో ఆశించిన ఆదాయం రాకపోవడంపై దృష్టి సారించాలని సూచించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎర్రచందనం విక్రయాలకు, దాని విలువ నిర్ధారణకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. వేల కోట్ల విలువైన ఎర్రచందనం రాష్ట్రానికి ఒక వరం లాంటిదని, దీనిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఖజానాకు భారీ ఆదాయం సమకూర్చుకోవచ్చని అన్నారు. కమిటీ ద్వారా ఎర్రచందనం నిల్వలు, వాటి విలువపై స్పష్టమైన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం రవాణాను కఠినంగా నియంత్రించాలని, మద్యం సరఫరా నుంచి అమ్మకాల వరకు పూర్తి పారదర్శకత ఉండేలా రియల్ టైమ్ ట్రాకింగ్ వ్యవస్థను పటిష్టం చేయాలని ఆదేశించారు. రవాణా శాఖ ఆదాయం ఇతర దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే తక్కువగా ఉండటంపై దృష్టి సారించి, ఆదాయ మార్గాలను అన్వేషించాలని కోరారు. నూతన ఎక్సైజ్ విధానం సత్ఫలితాలనిస్తున్నా, మరింత మెరుగుపడాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) మే 11 నాటికి కేంద్రం నుంచి రూ.12,717 కోట్లు మాత్రమే వచ్చాయని, ఇది గత ఏడాదితో పోలిస్తే 26 శాతం తక్కువని అధికారులు సీఎంకు వివరించారు. ఆదాయార్జన శాఖలన్నీ నిర్దేశిత లక్ష్యాలను అధిగమించి, రాష్ట్ర ఆర్థిక స్వావలంబనకు కృషి చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

# గన్నవరం మానవత స్వచ్ఛంద సంస్థ సేవ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : మే 13 గన్నవరం గాంధీచౌక్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం శాఖ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు . ప్రచండ భానుడి ఉగ్రరూపంతో అల్లాడిపోతున్న ప్రజలు దాహర్తి తీర్చాలనే ఉద్దేశంతో దాతలు కీర్తిశేషులు శ్రీమతి కర్రా ఝాన్సీ లక్ష్మీబాయి జ్ఞాపకార్థం అమె భర్త ఉపాధ్యాయలు కర్రా వరప్రసాద్ మజ్జిగ పంపిణీ చేయటకు ముందుకు వచ్చారు. మజ్జిగ పంపిణీ చేసిన దాత కర్రా వరప్రసాద్ ను మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ధన్యవాదాలు తెలియజేశారు. రోజు రోజు ఉష్ణోగ్రతలు పెరిగి ఎండులు వీపరితంగా పెరుగుతున్న దృష్ట్యా వడదెబ్బకు గురికాకుండా ప్రజలు ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు మజ్జిగ పంపిణీ చేశామన్నారు..మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం శాఖ అధ్యక్షులు మ దుపల్లి బాలకృష్ణ మూర్తి, సంయుక్త కార్యదర్శి వీసం ప్రసాదరావు, సభ్యులు గన్నే వెంకట్రావు, వడ్లమూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణ (టైలరింగ్) కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): నంద్యాల పట్టణంలో బీసీ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ హై స్కూల్ లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ (టైలరింగ్) కార్యక్రమాన్ని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ కుట్టు మిషన్ నేర్చుకోవడం ద్వారా ఉపాధి అవకాశం లభిస్తుందని ఆడవారికి ఇది ఎంతో ఆర్థికంగా ఆసరాగా ఉంటుందన్నారు.బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమంలో ఆసక్తి ఉన్న మహిళలు వారి పేర్లను నమోదు చేసుకొని ఉచిత కుట్టు మిషన్ నేర్చుకోవాలని తెలిపారు. 90 రోజులు ఈ కార్యక్రమం ఉంటుందని,ఎవరికైతే ఈ కార్యక్రమంలో 80 శాతం హాజరు ఉంటుందో వారికి ఉచితంగా కుట్టు మిషన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.కావున ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుస్సేన్ , కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాల సూపర్వైజర్ బాల హుస్సేన్ , మున్సిపల్ హై స్కూల్ హెచ్ఎం అసదుల్లా ,11వ వార్డు టిడిపి ఇన్చార్జి కట్టెల అఫ్జల్ బాషా , మా భాష ,కరిముల్లా , ఫారత్ , గుర్రప్ప మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చౌడేశ్వరి దేవికి జ్యోతులు



రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): తొగట వీర క్షత్రియులేప ఇలవేల్పు చౌడేశ్వరి దేవి ఉత్సవంలో భాగంగా చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి మహోత్సవ వేడుకలు స్థానిక రైలు స్టేషన్ రోడ్ లోని చౌడేశ్వరి ఆలయంలో ఏ అర్ధరాత్రి నుంచి ఘనంగా జరుపనున్నారు. ఉత్సవం సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీప కాంతులతో సుందరీకరించారు. అలాగే ఆలయం నుంచి ప్రధాన వీధుల గుండా అమ్మవారిని ఊరేగించేందుకై ఉత్సవ రథ పల్లకిని పలు రకాల పుష్పాలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. జ్యోతికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి పుణ్యహావచనం, శాంతి పూజలు జరుపనున్నారు. జ్యోతులకు ముందు ఊరేగింపులో కలశాలతో మహిళలు, మంగళ వాయిద్య కళాకారులు పాల్గొననున్నారు. అమ్మవారి జ్యోతులను తలపై ఉంచుకుని నృత్యం చేస్తూ భక్తిశ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొనే భక్తులు అమ్మవారి ఆలయానికి చేరుకుని ఆలయంలో కొలువుదీరిన చౌడేశ్వరి దేవిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించనున్నారు. ఆలయ నిర్వహకులు భక్తులకు మధ్యాహ్నం అన్నదానం చేపట్టారు. తొగట వీర క్షత్రియుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే జ్యోతుల మహోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుండడంతో గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ఉత్సవ వేడుకలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులవుతారు.

# రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు గూడూరి ఎలక్షన్ బాబు







ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): వినుకొండ మండలం శివాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యర్రగొండపాలెం మండలం గడ్డమీదపల్లి వాసులు మరణించారన్న వార్త తెలిసుకున్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు హుటాహుటిన వినుకొండ వైద్యశాలకు ప్రభుత్వ చీఫ్ జీవీ ఆంజనేయులు ఎరిక్షన్ బాబు పీడీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున ఆర్టీవో మధు లత టీడీపీ మండల అధ్యక్షులు చేకూరి సుబ్బారావుతో కలిసి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా భౌతిక కాయాలను సందర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. దురదృష్ట ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ విచారం వ్యక్తం చేశారని తెలిపారు.

# నంద్యాల మెడికల్ కాలేజ్ కొత్త ప్రిన్సిపల్ గా డాక్టర్ ఎ సురేఖ.



నంద్యాల రిపోర్టర్ / మోహన్ (శుభోదయం న్యూస్ ): నంద్యాల మెడికల్ కాలేజ్ కొత్త ప్రిన్సిపల్గా డాక్టర్ సురేఖ నియమితులయ్యారు. గతంలో తాను కడపలో మెడికల్ కాలేజీలో వర్క్ చేసి బదిలీ మీద నంద్యాలకు వచ్చానని నంద్యాల మెడికల్ కాలేజీలో వసతులు సరిగ్గా లేవని అవన్నీ సిబ్బంది సహకారంతో అన్ని పూర్తి చేస్తానని వివరించారు.నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎమర్జెన్సీ మెడిసిన్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థిని డాక్టర్ లింషా ముస్తఫా, ఎమర్జెన్సీ విభాగానికి ఉద్దేశపూర్వకంగా స్వీయ-హానిని ప్రదర్శించే రోగుల ప్రొఫైల్ మరియు ఫలితం' అనే అంశంపై ఆమె చేసిన అసాధారణ పరిశోధనకు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ద్వారా అత్యుత్తమ పరిశోధన ప్రశంసా పత్రం లభించింది అని మెడికల్ కాలేజీ వైస్ ప్రినిసిపాల్ డాక్టర్ బాలేస్వరి తెలిపారు.

# దయా బాబు అకాల మరణం బాధాకరం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



(శుభోదయం న్యూస్): బాపట్ల పట్టణానికి చెందిన బాపట్ల పార్లమెంటు ప్రధాన కార్యదర్శి తానికొండ దయాబాబు ఆకస్మిక మరణ వార్త వినగానే బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని దయా బాబు పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు,

# గన్నవరంలో క్రీడావసతుల కల్పన కృషి : యార్లగడ్డ



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : క్రీడాకారులకు, యువత కోసం గన్నవరం నియోజకవర్గంలో అన్ని రకాల క్రీడావసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తెలిపారు. గన్నవరం రైల్వే స్టేషన్ రోడ్ లోని ప్రభుత్వభూమిలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో క్రికెట్ బాక్స్, స్విమ్మింగ్ పూల్, బ్యాడ్మింటన్ కోర్టుల నిర్మాణ పనులకు మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే యార్లగడ్డ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు క్రీడా వసతులు కల్పిస్తే వారిలో దాగున్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని తద్వారా జాతీయంగా అంతర్జాతీయంగా క్రీడాకారులు



తయారవుతారని పేర్కొన్నారు. యువతలోని క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు గన్నవరం నియోజకవర్గంలోని ప్రధాన గ్రామాల్లో క్రికెట్ బాక్స్ ఏర్పాటు చేయడంతో పాటు షటిల్ వాలీబాల్ కోర్టులను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్టు చెప్పారు. ముందుగా గన్నవరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఇక్కడ వీటిని ఏర్పాటు చేస్తున్నామని 40 రోజుల్లో నిర్మాణం పూర్తి చేసుకొని యువతకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఇక్కడ డిమాండ్ ను బట్టి జాతీయ రహదారిపై మరదలు ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. రామవరప్పాడు, బాపులపాడు గ్రామాల్లోనూ ఇదేవిధంగా కోర్టులు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్న, గూడపాటి తులసి మోహన్, మద్దినేని వెంకటేశ్వరరావు, కొమ్మరాజు సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా సీనియర్ జర్నలిస్ట్ ఆలపాటి సురేష్ కుమార్



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) :నియమించటంతో హనుమాన్ జంక్షన్ లో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హనుమాన్ జంక్షన్ కు చెందిన ప్రముఖులు స్వాతంత్ర్య సమరయోధులు ఆలపాటి లక్ష్మయ్య, సత్యన్నారాయణ ల సోదరుడు ఆలపాటి రంగారావు కుమారుడు ఆలపాటి సురేష్. ఆలపాటి రంగారావు ఉద్యోగరీత్యా గుంటూరు జిల్లాలో ఉండేవారు.సురేష్ విజయనగరం, మహబూబ్ నగర్ హైదరాబాద్ ఇండియన్ ఎక్స్ ప్రెస్, ఆంధ్రప్రభ దినపత్రికలో పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు.అనంతరం టి.వి, 9 లో ఇన్ పుట్ ఎడిటర్ గా పనిచేశారు. రెండు సంవత్సరాలు పాటు నిర్వహించనున్న ఈ పదవీ బాధ్యతలు కేబినెట్ రాంక్ హోదా కల్పిస్తుంది. ఆలపాటి సురేష్ 2019-2024 వరకు రాష్ట్రంలో జరిగిన మరణ కాండను విధ్వంసం పేరుతో కళ్ళకు కట్టినట్టు రాసిన పుస్తకాన్ని అప్పట్ మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవిష్కరించారు. అది ఆలపాటి కి మంచి పేరు తెచ్చిపెట్టింది. ప్రెస్ అకాడమీ చైర్మన్ గా తనకు పదవీ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సోమవారం మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా ఆలపాటి సురేష్ ను నియమించటం పట్ల హనుమాన్ జంక్షన్ వివిధ ప్రాంతాల్లో ఉన్న కుటుంబ సభ్యులు, స్నేహితులు , జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తూ ఆలపాటి కి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు.

# వల్లభనేని వంశీకి బెయిల్ మంజూరు



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) :వైసీపీ నేత వల్లభనేని వంశీకి ఎట్టకేలకు బెయిల్ మంజూరైంది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఆయన రెండు నెలలుగా జైలులో ఉన్న విషయం తెలిసిందే. కొన్నిరోజులుగా విచారణ జరుపుతున్న విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు ఇవాళ బెయిల్ ఇచ్చింది. భూకబ్జా కేసులో ఇప్పటికే ఆయన బెయిల్ మంజూరైన విషయం తెలిసిందే. అయితే టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో బెయిల్పై ఇంకా తీర్పు వెలువడలేదు. దీంతో ఆయన జైలులోనే ఉండనున్నారు.

# అర్హులందరికీ అన్నదాత సుఖీభవ : యార్లగడ్డ



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) :అర్హులైన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్నదాత సుఖీభవ పథకాన్ని అందజేస్తామని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. మంగళవారం సాయంత్రం గన్నవరం ఎండిఓ కార్యాలయంలో వ్యవసాయ, విద్యుత్ శాఖ, డ్రైనేజీ డిపార్ట్మెంట్ అధికారులతో అయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం అర్హులైన రైతులందరికీ అందించేలా అధికారులు జాబితాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గన్నవరం నియోజకవర్గంలో అర్హులైన ఏ ఒక్క రైతుకు అన్యాయం జరిగినా సహించేది లేదని హెచ్చరించారు. రుతుపవనాలు ఇప్పటికే అండమాన్ నికోబార్ దీవులని తాకటంతో ఈ ఏడాది మన రాష్ట్రంలో ముందుగానే వర్షాలు కురిసే అవకాశం ఉందని దీంతో ఖరీఫ్ సీజన్ ముందుగానే మొదలవుతుందన్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు కొరత లేకుండా చూడాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ముందస్తుగా వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో విద్యుత్ శాఖ వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రమాదాల నివారణ చర్యలను చేపట్టాలని వంగిపోయిన స్తంభాలను, కిందకు వేలాడతీగలను సరిచేయాలని ఆదేశించారు. ఏడాది భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తుండటంతో వరద ముంపు నివారించేందుకు గన్నవరం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో డ్రైనేజీ డిపార్ట్మెంట్ అధికారులు డ్రైనేజీలను శుభ్రం మురుగునీటి పారుదలకు అడ్డంకులు తొలగించాలని ఆదేశించారు. ముందుగా గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రం లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన యార్లగడ్డ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దయా బాబు ఇక లేరు అంతిమయాత్రలో ప్రముఖ నాయకులు



(శుభోదయం న్యూస్): బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తానికొండ దయా బాబు పార్థివదేహానికి తెలుగుదేశం పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించి అనంతరం దయా బాబు అంతిమయాత్రలో పాల్గొన్న



,బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ,బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు.

# సిద్ధవటం లోని పురవీధులలోనాకాబంది నిర్వహించిన పోలీసులు.



సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్( శుభోదయం న్యూస్)మండల కేంద్రమైన సిద్ధవటం లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో మంగళవారం కార్డెన్ సర్చ్ కార్యక్రమం నిర్వహించి పలు అనుమానితుల గృహాలు తనిఖీ చేశారు.ఈ సందర్భంగాసర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ



అశోక్ కుమార్ ఆదేశాల మేరకుఅనుమానస్పద వ్యక్తుల గృహా గృహాలలో సోదాచామన్నారు. రౌడీషీటర్లకు అవగాహన కల్పించామని సైబర్ క్రైమ్, చోరీల నియంత్రణపై అవగాహన కల్పించామని ఎవరైనా కొత్త వ్యక్తులుఅనుమాన పద వ్యక్తులు కనబడితే పోలీసులకుసమాచారం తెలపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై మహమ్మద్ రఫీ,స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర హస్తకళ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా డాక్టర్ హరి ప్రసాద్



సిద్ధవటం మండల విలేకరి జగిర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ జనసేన పార్టీ పీఏసీ సభ్యులు డాక్టర్ హరిప్రసాద్ గారిని అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ అతికారి కృష్ణ గారు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనసేన పార్టీ పిఏసి సభ్యులు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు మరియు ఆంధ్ర ప్రదేశ్ జనసేన పార్టీ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన డాక్టర్ హరిప్రసాద్ గారిని అన్నమయ్య జిల్లా రాజంపేటపార్లమెంట్ సమన్వయకర్త శ్రీ అతికారి కృష్ణ గారు కలిసి దుశ్యాలువాతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు భవిష్యత్తులో మరింత ఉన్నత సాయి పదవులు అలంకరించి ప్రజల ఆధార అభిమానాలు పొందాలన్నారు.

## పిడుగురాళ్ల పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ - శీనివాసరావు (శుభోదయం నూస్): పల్నాడు జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో పిడుగురాళ్ళ పట్టణ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ది.15.05.2025 న అనగా గురువారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు పిడుగురాళ్ళ పట్టణములో గల మన్నెం పుల్లారెడ్డి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల నందు గురజాల నియోజకవర్గస్థాయి ప్రజాసమస్యల పరిష్కారవేదిక( పి జి ఆర్ ఎస్ ) కార్యక్రమము ఏర్పాటు చేయట జరిగినది. మరియు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి 6:00 గంటల వరకు మార్కెట్ యార్డ్ నందు సమీక్షా సమావేశం జరుగును. ఈ కార్యక్రమమునకు నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మరియు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరవుతారు. ఈ కార్యక్రమములో అర్జీదారుల సమస్యలను శ్రీయుత జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ , డి ఆర్ ఓ మరియు అన్నీ శాఖల జిల్లా అధికారులు స్వయంగా పరిశీలిస్తారు. కావున పిడుగురాళ్ళ పట్టణ ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగపరచుకొని మీ యొక్క భూ సమస్యలు, రేషన్ కార్డ్ సమస్యలు, పెన్షన్ మరియు ఇతర సమస్యలను అధికారుల దృష్టికి విన్నవించుకోవలసినదిగా తెలియజేయడమైనది.

## కడనూతలలో బాలికా హక్కులపై అవగాహనా సదస్సు



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: బోగోలు మండల పరిధిలోని అల్లిమడుగు గ్రామ సచివాలయం కడనూతలఅంగన్వాడీకేంద్రంలోమంగళవారంకావలిఐ.సి.డి.యస్ ప్రాజెక్ట్ సిడిపిఓసౌజన్య "కిషోరివికాసం"కార్యక్రమంలో భాగంగా,బాలలహక్కులు,ఫోక్సో చట్టంపైఅవగాహనకార్యక్రమంనిర్వహించడంజరిగింది.కార్యక్రమంలోభాగంగామహిళా పోలీసు జయశ్రీమాట్లాడుతూగ్రామ



సచివాలయంపరిధిలోనియుక్తవయస్సుపిల్లలకువారిహక్కులగురించివివరించారు.మానవజీవితంలోబాల్యం అత్యంతప్రాధాన్యతను సంతరించుకున్నదని,బాలలభౌతిక,సామాజిక అభివృద్ధికి,తోడ్పాటుకుపెద్దలు అవకాశంఇవ్వాలని,ప్రభుత్వం వారికిప్రత్యేకమైనహక్కులను కల్పించిందన్నారు.దేశంలోని బాలలుఅందరూఅసమానతలు లేకుండా జీవించాలనిఅందుకోసం అందరూకృషి చేయాల్సిన అవసరంవుందన్నారు. ఆడపిల్లలకుజీవించేహక్కు..రక్షణ హక్కు ఉన్నతి,అభివృద్ధిహక్కు. భాగస్వామ్యహక్కుఉంటాయని,తద్వారాపిల్లలు స్వేచ్ఛగాజీవించవచ్చునితెలిపారు. పిల్లలకు ఏవిధమైనఇబ్బంది జరిగిన1098నెంబరుకుఫోన్ చేయడంద్వారాఅధికారులకు సమాచారంఇవ్వాలనికోరారు.అంతేకాకుండా2012లోకేంద్ర ప్రభుత్వంపిల్లలనులైంగిక వేధింపులనుండిరక్షించడానికిఫోక్సోచట్టాన్నిఅమలులోనికి తెచ్చిందన్నారు.పైకార్యక్రమంలో పర్యవేక్షణాఅధికారి కోటేశ్వరి అంగన్వాడీటీచర్లుబాలత్రిపురసుందరి,నిర్మల,ఆశవర్కర్లు,పిల్లలతల్లులు,గ్రామప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## : ప్రజారక్షణవ్యవస్థ పటిష్టతకే నిఘానేత్రాలు-యస్.ఐభోజ్యా





(శుభోదయంన్యూస్) బిట్రగుంట:నేరపరిశోధననువేగవంతంచేసిప్రజారక్షణవ్యవస్థను పటిష్టంచేయడంలోభాగంగానిఘా నేత్రాలనుఏర్పాటుచేస్తున్నట్లు బిట్రగుంటఎస్.ఐభోజ్యానాయక్ తెలిపారు.మంగళవారంబోగోలు కూడలిలోదాతలసహకారంతో ఏర్పాటుచేసిన 4సిసికెమేరలనుఆయనపరిశీలించాడు.రైల్వేగేటు పడమరవైపు,విశ్వనాథరావుపేట, ముంగమూరుక్రాస్ రోడ్డుతోపాటు మండలంలోనిప్రధానప్రాంతాలలోకూడా సి.సీకేమేరాలు ఏర్పాటుచేసేందుకు ఏర్పాట్లుచేస్తున్నామన్నారు.నిఘానేత్రాలు ఏర్పాటుచేయడంవలనఅపరిచితవ్యక్తులసంచారం, వాహనాలరాకపోకల నుగుర్తించి నేరపరిశోధనలోసత్వరపురోగతిసాదించేందుకుఉపయోగపడతాయన్నారు.

## దయా బాబు మృతి టిడిపి పార్టీకి తీరని లోటు ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్



(శుభోదయం న్యూస్): బాపట్ల పట్టణానికి చెందిన బాపట్ల పార్లమెంటు ప్రదాన కార్యదర్శి తానికొండ దయాబాబు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన,లోక్ సభ ప్యానల్ స్పీకర్ బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్.

## సైదాపురం మహిళలకు పుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



నెల్లూరు జిల్లా ప్రతినిధి శ్రీనివాసులు (శుభోదయం న్యూస్): సైదాపురం మహిళలకు పుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఉచిత కుట్టు శిక్షణ శిబిరము ప్రారంభోత్సవమునకు సంబంధించిన కార్యక్రమాన్ని సైదాపురం పాత హాస్పిటల్ ప్రాంగణమునందు గౌరవ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ గారిచే నిర్వహించబడినది. ఇందులో 90 రోజులపాటు శిక్షణ ఉంటుంది. 80% పైగా హాజరు ఉన్నవారికి ట్రైనింగ్ చివరి రోజున టైలరింగ్ మిషన్ ఉచితంగా పంపిణీ చేయబడును. సైదాపురంకు 100 టార్గెట్ అయితే 102 మంది దరఖాస్తు చేసుకొనియున్నారు. బీసీ లకు 32 ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి, కాపు, కమ్మ,ఆర్యవైశ్య, బ్రాహ్మణ కులాలకు 68 కలిపి 100 టార్గెట్ గా ఉంది ఈ శిక్షణ శిబిరం సైదాపురం ఎంపీపీ ఎలిమెంటరీ స్కూల్ హెచ్ /డబ్ల్యు నందు గౌరవ ఎమ్మెల్యే గారిచే ప్రారంభించబడినది. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ . నిర్మల గారు, ఎమ్మార్వో రమాదేవి గారు,జడ్పీటిసి పోలయ్య గారు మరియు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

## అజాత శత్రువు తానికొండ కు అన్నం అర్పించిన అశ్రునివాళి



(శుభోదయం న్యూస్) : బాపట్ల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తానికొండ దయాబాబు పార్థివ దేహానికి మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఘన నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. దయ బాబుతో తనకున్న అనుబంధాన్ని కుటుంబ సభ్యులకు వివరించారు. కుటుంబానికి అన్ని విధాల ఎల్లవేళలా అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు తెలిపారు.

## : కొలతలు లేకుండా రోజు కూలీ 600 రూపాయలు చెల్లించాలి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు కొలతలు లేకుండా రోజుకు 600 రూపాయలకు కూలీని చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.మంగళవారం మండల పరిధిలోని నాగారం గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్ద కూలీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు కొలతలు లేకుండా పని కల్పించి రోజువారి కూలీ 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు,కేరళ వామపక్ష ప్రభుత్వం కొలతలు లేకుండా రోజు కూలీ 600 రూపాయలు ఇస్తూ కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తుందని కేరళ విధానాన్ని తెలంగాణలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులను సక్రమంగా కేటాయించకుండా,కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయకుండా పేదలకు ఉపాధిని కల్పించే ఈ పథకాన్ని క్రమక్రమంగా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని కూలీలందరూ ఈ పథకం రక్షణ కోసం ఈనెల 20 వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలోభాగస్వాములు కావాలని పథకాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సమ్మెకు కార్మిక సంఘాలు, రైతు సంఘాలు,వ్యవసాయ కార్మిక సంఘాలతో పాటు రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్ సిపిఎం,సిపిఐ,బిఎస్ఎస్పి ఇతర పార్టీలు,స్వచ్ఛంద సంస్థలు మద్దతు నుంచిపాల్గొంటున్నాయని కార్మికులందరూ పాల్గొని సమ్మె ను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో కేవీపీస్ మండల సహాయ కార్యదర్శి గొల్ల శివ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏర్పుల పాండు, చిప్పలపల్లి శంకరయ్య,బల్లేపు స్వామి, పర్వతం గట్టు,గోళ్ళ వెంకటమ్మ, ఏర్పుల సబిత, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కళ తప్పుతున్న రైతు వేదికలు బొడ్డు శ్రీనివాస్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ చౌటుప్పల్



చౌటుప్పల్ మే 13 (శుభోదయం న్యూస్): నాడు బీఆర్ఎస్ హయాంలో నిత్యం రైతులతో కళకళలాడిన రైతు వేదికలు, నేడు కాంగ్రెస్ పాలనలో నిర్వహణ లేక కళావిహీనంగా మారుతున్నాయి అని చౌటుప్పల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. ఇప్పటివరకు రైతు వేదికలకు నిధులు మంజూరు చేయకుండా, చక్కగా ఉన్న వ్యవస్థలను నాశనం చేస్తున్న సైకో రేవంత్ సద్వినియోగం చేసుకోలేని అసమర్థత పాలన మాటలు కోటలు దాటుతున్నాయి ఆర్భాటాలు ప్రచారాలు చేసుడే తప్ప అమలు చేసుడు లో లేకపాయే అందాల పోటీలో ఉన్న ప్రేమ రైతుల మీద లేకపాయ అంటున్న రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతుల ఆత్మహత్యలు పెరిగాయి అని బొడ్డు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## అజర్‌బైజాన్ మరియు టర్కీ టూరిజంను నిలిపివేయాలి బొంగు ప్రసాద్ గౌడ్, బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడు




చౌటుప్పల్ మే 13 (శుభోదయం న్యూస్): బ్లూ ఇండియా పార్టీ భారతీయ పౌరులను అజర్‌బైజాన్ మరియు టర్కీలకు ప్రయాణాలను నిలిపివేయాలని కోరుతోంది. ఈ రెండు దేశాలు పాకిస్థాన్‌కు స్పష్టమైన మద్దతు ఇవ్వడం ద్వారా మరియు అంతర్జాతీయ వేదికలపై భారత వ్యతిరేక వైఖరిని అవలంబించడం ద్వారా భారతదేశంపై నిరంతరం వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నాయి. భారతీయ టూరిజం నుండి గణనీయమైన ఆర్థిక ప్రయోజనాలను పొందుతున్నప్పటికీ, ఈ దేశాలు భారతదేశ సార్వభౌమత్వం మరియు ఆసక్తులను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నాయి. దీనికి విరుద్ధంగా, అజర్‌బైజాన్ మరియు టర్కీలకు ప్రాంతీయ ప్రత్యర్థులైన ఆర్మేనియా మరియు గ్రీస్ దేశాలు భారతదేశానికి స్థిరమైన దౌత్యపరమైన మద్దతును అందించాయి, ప్రస్తుత భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల సమయంలో కూడా. ఈ రెండు దేశాలు అసాధారణమైన సాంస్కృతిక, చారిత్రక మరియు సహజ ఆకర్షణలను అందిస్తాయి, ఇవి భారతదేశ విలువలు మరియు ఆసక్తులతో సమలేఖనం చేసే దేశాలతో సంబంధాలను బలోపేతం చేయాలనుకునే భారతీయ ప్రయాణికులకు అద్భుతమైన. సందర్శనాస్థానాలుగా నిలుస్తాయి. బ్లూ ఇండియా పార్టీ భారతీయ పౌరులను అజర్‌బైజాన్ మరియు టర్కీలను సందర్శించకుండా ఉండాలని మరియు టర్కిష్ ఎయిర్‌లైన్స్‌ను ప్రయాణానికి ఉపయోగించకుండా ఉండాలని గట్టిగా కోరుతోంది. బదులుగా, ఆర్మేనియా మరియు గ్రీస్‌ల అసమానమైన ఆతిథ్యం మరియు వారసత్వాన్ని అన్వేషించమని ప్రయాణికులను కోరుతోంది, తద్వారా భారతదేశంతో పరస్పర గౌరవం మరియు సంఘీభావాన్ని కలిగి ఉన్న దేశాలతో సంబంధాలను బలోపేతం చేయవచ్చు. "మన విలువలను పంచుకునే మరియు మన దేశానికి మద్దతు ఇచ్చే దేశాలకు మన టూరిజంను మళ్లించడం ద్వారా, మనం భారతదేశ గౌరవం మరియు అంతర్జాతీయ స్థానానికి మన నిబద్ధతను ధృవీకరిస్తాము," అని బ్లూ ఇండియా పార్టీ తెలిపారు. "మన మిత్రులను పోషిద్దాం మరియు మన వ్యతిరేకులతో సంబంధం ఉన్నవారికి మద్దతును నిలిపివేద్దాం.

## తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియాను.... మర్యాదపూర్వకంగా కలిసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) : సి.ఎం.డి శ్రీ సందీప్ కుమార్ సుల్తానియా ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీగా నియమితులైన నేపథ్యంలో రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సుల్తానియా పాలనాపరమైన అనుభవం, పరిపక్వత మరియు ప్రజాసేవ పట్ల నిబద్ధతతో విశిష్టమైన పేరు సంపాదించుకున్నారు. ప్రభుత్వ యంత్రాంగంలో వివిధ పదవుల్లో బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజల నమ్మకాన్ని పొందిన ఈ నిజాయితీ పరుడు, ఫైనాన్స్ శాఖ వంటి కీలక విభాగానికి మార్గ నిర్దేశకుడిగా నియమితులవడం రాష్ట్ర అభివృద్ధికి గొప్ప శుభపరిణామం. అని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత బలపడేలా, పారదర్శకత మరియు సమర్థతకు ప్రాధాన్యతనిస్తూ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి శ్రీ సుల్తానియా గారు తన సత్తా చాటుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన తీసుకొచ్చే విధానాలు మరియు నిర్ణయాలు, వనరుల సమర్థ వినియోగం ద్వారా రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను మరింత మెరుగుపరుస్తాయని ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. రామగుండం నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చేలా, అభివృద్ధి ప్రణాళికల్లో పాల్గొనేటటువంటి ఆర్థిక సహాయాల సమీకరణకు శ్రీ సుల్తానియా మార్గదర్శకత ఉపయుక్తంగా నిలుస్తుందని అన్నారు. ఆయన అనుభవం, విజ్ఞానం ప్రజలకు ప్రయోజనకరంగా నిలుస్తుందన్న నమ్మకం వ్యక్తం చేశారు.మానవీయత, సమర్థత, నియమ నిబద్ధత కలిగిన నాయకత్వానికి ప్రతీక అయిన శ్రీ సుల్తానియా సేవలు మా రాష్ట్రానికి వరంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను. అని రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు.శ్రీ సుల్తానియా గారికి కొత్త బాధ్యతలలో విజయాల వృద్ధిని కోరుతూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఆయన పాత్ర మరింత గణనీయంగా ఉండాలని ఆకాంక్షించారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## కంటోన్మెంట్ వార్డు 7 పెద్దకమేల బస్తీలో పర్యటించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్ ...



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), మే 13:బస్తీలో కమ్యూనిటీ హాల్ లేక నిరుపేదలు చిన్న ఫంక్షన్ చేసుకుందామన్న లక్షల్లో వెచ్చిస్తు ఆర్థికంగా నష్టపోతున్నారని ఎమ్మెల్యేకు తెలియజేశారు. కమ్యూనిటీ హాల్ ను మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ గా నిర్మించి అందరికీ అందుబాటులోకి తేవాలని తెలిపారు. ముఖ్యంగా రేషన్ దుకాణం అందుబాటులో లేక తిరుమలగిరి వెళ్లాల్సి వస్తుందని తెలిపారు.విద్యుత్ స్తంభాలు లేక కాలనీలోని కొన్ని ఏరియాలో చీకట్లో ఉన్నాయని తెలిపారు.కాలనీలో పైప్ లైన్లు కూడా లేక మంచినీటి సరఫరా లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని తెలిపారు.బస్తీలో అంగన్వాడి సెంటర్ లేక గర్భిణీలు చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఇల్లు లేని పేదవారికిఇందిరమ్మ ఇండ్లుపథకం వర్తింపజేయాలని కోరారు.బస్తీలో నెలకున్న సమస్యలను పరిష్కరించేందుకు అడిగిమరీ కాలనీకి వచ్చి సమస్యలు తెలుసుకుంటున్నాని తెలిపారు.కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కంటోన్మెంట్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు.

## ఒంగోలులో మురళి నాయక్ కి ఘనంగా నివాళులు




ఒంగోలు, శుభోదయం న్యూస్: ఒంగోలు ఎలక్ట్రానిక్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మురళి నాయక్ గారికి ఘనంగా నివాళులు అర్పించి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఒంగోలు పట్టణ కార్పొరేషన్ మేయర్ గారైనటువంటి శ్రీమతి గంగాధర్ సుజాత మరియు అసోసియేషన్ ప్రెసిడెంట్ అయినటువంటి నరసింహరాజు ప్రధాన కార్యదర్శిగా ఉన్నటువంటి చిరంజీవి పివి శేషయ్య అదేవిధంగా సహాయ కార్యదర్శిగ జై రాజు ఉన్నం హరిబాబు బోడపాటి శ్రీనివాసరావు మోడ్రన్ వెంకటేశ్వరరావు ప్రెసిడెంట్ రాజు సెక్రటరీ సుబ్బారావు ట్రెజరీ అనిల్ బాబు మరియు సీనియర్ టెక్నీషియన్ అయినా బిపిఎల్ భాష పాల్గొన్నారు.



# అప్పు తీర్చడం ఎలా?: చాట్‌జీపీటీ సమాధానం






చాలీచాలని జీతాలతో పనిచేసేవారి సంఖ్య ఎక్కువే ఉంది. జీతాలు సరిపోక పోవడంతో లోన్స్ తీసుకోవడం లేదా ఇతరుల దగ్గర అప్పు చేయడం వంటివి చేస్తారు. అప్పులు ఎక్కువైపోయినప్పుడు వాటిని ఎలా తీర్చాలో తెలియక కొందరు సతమతమవుతారు. చేసిన అప్పును సులభంగా ఎలా తీర్చాలి?, అనే ప్రశ్నకు.. చాట్‌జీపీటీ ఇచ్చిన సమాధానం ఇక్కడ చూసేద్దాం.

స్నోబాల్ విధానం: మీరు చేసిన మొత్తం అప్పుల్లో చిన్న అప్పులను ముందుగా తీర్చేయాలి. ఇలా చేయడం వల్ల అప్పుల సంఖ్య తగ్గుతుంది. ఇది మీకు కొంతవరకు మానసిక ప్రశాంతతను అందిస్తుంది.

అవలాంచీ విధానం: అత్యధిక వడ్డీ చెల్లిస్తున్న అప్పులను ముందుగా తీర్చేయాలి. వడ్డీ ఎక్కువ కడుతున్న అప్పులు తీర్చేయడం వల్ల.. ఆర్థిక భారం కొంత తగ్గుతుంది. ఎక్కువ వడ్డీ చెల్లించే అవసరం కూడా ఉండదు. బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్: చిన్న మొత్తంలో అప్పు ఉంటే.. దానిని క్రెడిట్ కార్డుకు బదిలీ చేయడం ఉత్తమం. ఇలా క్రెడిట్ కార్డు ద్వారా అప్పు చెల్లించడం ద్వారా ఆర్థిక ఒత్తిడి తగ్గుతుంది. వడ్డీ రేటు కూడా కొంత తగ్గుతుంది.

ఆదాయాన్ని పెంచి, ఖర్చులను తగ్గించండి: అనవసరమైన ఖర్చులను తగ్గించుకోవాలి. ఆదాయాన్ని పెంచుకోవడానికి పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేయడం వంటివి చేయాలి. పొదుపు చేయడం పెంచాలి. మీ డబ్బు ఎక్కడ.. ఎక్కువ ఖర్చు అవుతుందో అర్థం చేసుకోవడానికి మీ ఆదాయం, ఖర్చులను బేరీజు వేసుకోండి. ఇలా చేసినప్పుడు ఖర్చులు తగ్గించడం సాధ్యమవుతుంది. అప్పుల ఏకీకరణ: బ్యాంకులలో ఒకటి కంటే ఎక్కువ లోన్స్ తీసుకుని ఉన్నట్లయితే.. వాటన్నింటినీ ఒకటే లోన్ కిందికి వచ్చేలా మార్చుకోవాలి. ఇలా చేయడం వల్ల వడ్డీ తగ్గుతుంది. ఈఎంఐ విధానం ద్వారా అప్పు చెల్లిస్తారు కాబట్టి.. అప్పు చెల్లించడం సులభతరం అవుతుంది.



# ట్రిప్ కోసం బెస్ట్ గ్యాడ్జెట్స్ ఇవే..

ప్రపంచాన్ని చుట్టేయడం ఒక అందమైన అనుభవం. అందుకే, చాలామంది కాస్త తీరిక దొరికితే చాలు, బ్యాగ్‌లో బట్టలు సర్దేసుకుని, ప్రయాణాలకు సిద్ధపడుతుంటారు.ఇప్పుడు మీ ప్రయాణాన్ని మరింత సులభంగా, సౌకర్యవంతంగా మార్చేయడానికి అవసరమయ్యే ఎనర్జీ గేర్స్.. ఈ గ్యాడ్జెట్స్..

**చేతిలోనే వాటర్ ఫిల్టర్**

ప్రయాణం చేటప్పుడు ప్రతిచోటా శుభ్రమైన నీరు దొరకడం చాలా కష్టం. అలాగని, అపరిశుభ్రమైన నీటిని తాగితే, రోగాల బారిన పడతాం. ఇందుకోసమే మార్కెట్‌లోకి వివిధ వాటర్ ప్యూరిఫైయింగ్ వాటర్ బాటిల్స్ అందుబాటులోకి వచ్చేశాయి. ఇవి ఫిల్టర్, యూవీ- సీ లైట్ పద్ధతులతో నీటిలోని బ్యాక్టీరియా, వైరస్, ఇతర సూక్ష్మజీవులను, మలినాలను తొలగించి శుభ్రమైన తాగునీటిని అందిస్తాయి. ఇవి క్యాంపింగ్, ట్రెక్కింగ్, ట్రావెలింగ్ చేసే వారికి బాగా ఉపయోగపడతాయి. బ్యాటరీలతో పనిచేసే వీటిని చార్జ్ చేసుకొని వాడుకోవచ్చు. ధర వివిధ కంపెనీలను బట్టి రూ. పది నుంచి ఇరవై వేల వరకు ఉంటాయి.

**పాకెట్‌లో సూర్యశక్తి**

ట్రావెలింగ్ చేస్తూ అడవిలో చిక్కుకున్నా కూడా మీ ఫోన్ బ్యాటరీ తగ్గిపోదు, ఒకవేళ మీ వద్ద ఈ 'సోలార్ పవర్ బ్యాంక్' కనుక ఉంటే. దీనిని చాలా చిన్నగా ఎక్కడికైనా సులభంగా జేబులో వేసుకొని వెళ్లేలా రూపొందించారు. ఇది కేవలం సౌరశక్తిని ఉపయోగించి, సుమారు 10,000 ఎమ్ఏహెచ్ వరకు బ్యాటరీని స్టోర్ చేసుకోగలదు. ఒకేసారి మూడు పరికరాలను చార్జ్ చేసుకునే వెసులుబాటు కూడా ఉంది. ఇది ఫాస్ట్ చార్జింగ్ సపోర్ట్‌తో పాటు, వాటర్‌ప్రూఫ్, డస్ట్‌ప్రూఫ్‌తో వస్తుంది. ఇక దీనికున్న రెండు పవర్‌ఫుల్ ఫ్లాష్‌లైట్లు మీకు మరో టార్చ్‌తో అవసరం లేకుండా చేస్తాయి. ధర రూ. 2,300.

**బ్యాగ్ పోయే రోజులు పోయాయి**

ప్రయాణాల్లో బ్యాగ్ పోయినా, ఏమాత్రం భయపడనక్కర్లేదు. ఇకపై చిటికెలో పోయిన బ్యాగు ఆచూకీ తెలుసుకోవచ్చు. తాజాగా విడుదలైన 'అరిస్ట్రా వోల్ట్ స్మార్ట్ లగేజీ బ్యాగ్'లో అబ్బురపరిచే ఫీచర్స్ ఎన్నో ఉన్నాయి. ఇందులోని జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్ సులభంగా బ్యాగ్ లొకేషన్‌ను ట్రాక్ చేస్తుంది. మొబైల్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను చార్జ్ చేసుకోవడానికి వీలుగా ఒక ఇంటిగ్రేటెడ్ పవర్‌బ్యాంక్ ఉంటుంది. డిజిటల్ లాక్ సిస్టమ్‌తో బ్యాగ్ భద్రత కూడా క్షేమంగా, సులువుగా మొబైల్‌తోనే చేసేయొచ్చు. మరో ఆసక్తికర విషయం ఏంటంటే, ఆటోమేటిక్ లగేజీ వెయిట్ చెక్ ఫీచర్. ఇది విమాన ప్రయాణాలు చేసే వారికి బాగా ఉపయోగపడుతుంది. ధర. రూ. 81,100.

**మినీ ఐరన్ మాస్టర్**

ప్రయాణాల్లో ఎదురయ్యే సమస్యల్లో బట్టల ఇస్త్రీ ఒకటి. సమస్య చిన్నదే అయినా, బిజినెస్ ట్రిప్స్, ప్రత్యేక కార్యక్రమాలు, ఫంక్షన్స్‌కు వెళ్లేటప్పుడు నలిగిన బట్టల కారణంగా, ట్రిప్ వైబ్ మొత్తం పాడవుతుంది.

ఈ చిన్న సమస్యను, ఒక చిన్న పోర్టబుల్ స్టీమ్ ఐరన్‌తో పరిష్కరించవచ్చు. చూడ్డానికి చిన్నగా, అతి తక్కువ బరువుతో ఉంటే ఈ స్టీమ్ ఐరర్న్ , కేవలం కొద్ది సెకండ్లలోనే వేడి అయ్యి, స్టీమ్‌తో బట్టల మడతలను పోగొడుతుంది. యూఎస్‌బీ పోర్ట్ ద్వారా చార్జ్ చే సుకొని వాడుకోవచ్చు. ధర రూ. 999. అంతకంటే తక్కువ, ఎక్కువలోనూ వివిధ బ్రాండ్‌లలో లభిస్తున్నాయి.

# ఏ రంగంపై ఇన్వెస్టర్లు ఆసక్తిగా ఉన్నారంటే..



భారత్-పాక్ యుద్ధం నేపథ్యంలో భౌగోళిక రాజకీయ మార్పుల కారణంగా భారతదేశ రక్షణ సాంకేతిక రంగాన్ని పెట్టుబడిదారులు అవకాశంగా చూస్తున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం బలమైన విధాన మద్దతు, వేగవంతమైన సాంకేతిక పురోగతి ఇందుకు కారణమని నిపుణులు అంచనా వేస్తున్నారు. రక్షణ రంగంలో స్వావలంబన సాధించేందుకు కేంద్రం దృష్టి సారించడం, పరిశ్రమ ఆవిష్కరణలు, వ్యూహాత్మక పరిష్కారాలకు భారత్ గ్లోబల్ హబ్‌గా రూపాంతరం చెందే అవకాశం ఉండడంతో ఇన్వెస్టర్లు ఈ రంగంపై ఆసక్తిగా ఉన్నట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

**పెట్టుబడుల వృద్ధికి కారణాలు**

దేశీయ రక్షణ తయారీని బలోపేతం చేసే లక్ష్యంతో భారత ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలను ప్రారంభించింది. ఈ చర్యల వల్ల వివిధ కంపెనీలతో ఇటీవల 253 అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకోవడంతో రూ.53,439 కోట్ల పెట్టుబడులు సమకూరే అవకాశం ఉంది. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యానికి పెద్దపీట వేయడం వల్ల రక్షణ సాంకేతిక పరిజ్ఞానంలో పెట్టుబడిదారులకు భారత్ ఆకర్షణీయంగా మారుతోంది.


**సాంకేతికత అభివృద్ధి**

సివిలియన్, మిలిటరీ అప్లికేషన్లకు సర్వీసులు అందించే డ్యుయల్-యూజ్ టెక్నాలజీలపై పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నారు. నిఘా, వ్యూహాత్మక కార్యకలాపాల కోసం స్వయంప్రతిపత్తి కలిగిన డ్రోన్ల తయారీ సంస్థలపై దృష్టి సారిస్తున్నారు. రియల్ టైమ్ ముప్పును గుర్తించడం కోసం ఏఐ ఆధారిత నిఘా వ్యవస్థలను రూపొందించే కంపెనీలను గుర్తిస్తున్నారు. సముద్ర భద్రత, అన్వేషణ కోసం అండర్ వాటర్ డ్రోన్లు, అధునాతన డిఫెన్స్ ఇమేజింగ్, ఇంటెలిజెన్స్ కోసం హైపర్ స్పెక్ట్రల్ ఉపగ్రహాల వంటి వాటిపై పెట్టుబడి పెట్టాలని యోచిస్తున్నారు.

కంపెనీల తీరు


డిఫెన్స్ టెక్ స్టార్టప్‌లు డీప్ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ (ఆర్ అండ్ డీ), మాడ్యులర్ టెక్నాలజీ, రెగ్యులేటరీ ప్రమాణాలకు అనుగుణంగా ప్రాధాన్యత ఇస్తూ దీర్ఘకాలిక పెట్టుబడులను ఆకర్షించే పనిలో ఉన్నాయి. కంపెనీలు తక్కువ ఖర్చుతో సుస్థిరమైన, కృత్రిమ మేధ ఆధారిత రక్షణ పరిష్కారాలపై దృష్టి సారిస్తున్నాయి.

# ఈ స్మార్ట్ టీవీల ఫీచర్లు అదుర్స్.. రూ.25 వేల ధర నుంచే ప్రారంభం



ప్రముఖ బ్రాండ్ షియోమి మన దేశంలో క్యూలెడ్ టీవీ ఎఫ్ఎక్స్ ప్రో, 4కె టీవీ ఎఫ్ఎక్స్ సిరీస్ స్మార్ట్ టీవీలను ప్రవేశపెట్టింది. తద్వారా మార్కెట్ లో తన ఉత్పత్తుల శ్రేణిని విస్తరించింది.ఈ రెండు స్మార్ట్ టీవీలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. హై-ఎండ్ ఆడియో విజువల్, స్మార్ట్ హోమ్ ఫీచర్లతో వీక్షకులకు థియేటర్ అనుభవాన్ని కలిగిస్తాయి. ఇవి మే 12వ తేదీ నుంచి కొనుగోలుదారులకు అందుబాటులోకి వస్తాయి.షియోమి క్యూలెడ్ టీవీ ఎఫ్ఎక్స్ ప్రో విషయానికి వస్తే.. దీనిలోని 43 అంగుళాల టీవీ ధర రూ.27,999 కాగా.. హెచ్ డీఎఫ్ సీ బ్యాంకు రూ.2 వేల క్యాష్ బ్యాక్ అందిస్తోంది. ఆ కార్డు ద్వారా ఈఎంఐ విధానంలో రూ.25.999కి కొనుగోలు చేయవచ్చు. అమెజాన్.ఇన్, ఫ్లిప్ కార్ట్, ఎంఐ.కమ్ లలో ఈ టీవీ అందుబాటులో ఉంది. ఇక దీనిలోనే 55 అంగుళాల టీవీపై కూడా హెచ్ డీఎఫ్ సీ క్యాష్ బ్యాక్ అందుబాటులో ఉంది. కేవలం రూ.37,999కి కొనుగోలు చేసుకోవచ్చు. అమెజాన్.ఇన్, ఎంఐ.కమ్ లో అందుబాటులో ఉంది. షియోమి 4కే టీవీ ఎఫ్ ఎక్స్ కు సంబంధించి 43 అంగుళాల టీవీ అసలు ధర రూ.26,499 కాగా హెచ్ డీఎఫ్ సీ బ్యాంకు క్యాష్ బ్యాక్ ద్వారా రూ.24,499కి కొనవచ్చు. అమెజాన్.ఇన్, ఎంఐ.కమ్ లో ఈ టీవీ దొరుకుతుంది. 55 అంగుళాల టీవీని రూ.34,999కి సొంతం చేసుకోవచ్చు. దీనికి హెచ్ డీఎఫ్ సీ క్యాష్ బ్యాక్ ఆఫర్ వర్తిస్తుంది. అమెజాన్.ఇన్, ఫ్లిప్ కార్ట్, ఎంఐ.కమ్ లలో అందుబాటులో ఉంది. రెండు స్మార్ట్ టీవీలూ హెచ్ డీఆర్10 ప్లస్ సపోర్టుతో ప్రతి ఫ్రేమ్ ను చక్కగా చూపిస్తాయి. డాల్బీ అట్మోస్ ద్వారా ట్యూన్ చేసిన 34 డబ్ల్యూ బాక్స్ స్పీకర్లతో ఆడియో చాలా బాగుంటుంది. ప్రైమ్ వీడియో, నెట్ ఫ్లిక్స్, జియో హాట్ స్టార్, జీ5, సోనీ ఎల్ఐవీ నుంచి అనేక కార్యక్రమాలను వీక్షించొచ్చు. అమెజాన్ ఎంఎక్స్ ప్లేయర్, యూట్యూబ్ తదితర వాటి ద్వారా కంటెంట్ ను ఆస్వాదించగలరు. తమ హోమ్ స్క్రీన్ నుంచి డీటీహెచ్ టీవీ చానెళ్లు, ఓటీటీ యాప్ ల మధ్య సజావుగా మారవచ్చు.

# స్మార్ట్ వాచ్‌లతో మరింత స్మార్ట్.. మదర్స్ డే గిఫ్ట్‌గా ఆర్డర్ చేసేయండి..!




ప్రతి ఒక్కరూ తమ తల్లికి ఏ బహుమతి ఇవ్వాలా అని ఆలోచిస్తారు. అయితే అమ్మకు స్మార్ట్ వాచ్ బహుమతిగా ఇస్తే బాగుంటుంది. సమయం చూసుకోవడంతో పాటు అనేక రకాలుగా ఉపయోగపడుతుంది.ప్రస్తుతం మార్కెట్ లో అందుబాటులో ఉన్న బెస్ట్ స్మార్ట్ వాచ్ లు, వాటి ధరలు, ఇతర ప్రత్యేకతలను తెలుసుకుందాం.

**ఆపిల్ వాచ్ ఎస్ఈ**

మణికట్టుకు అందాన్నివ్వడంతో పాటు నాణ్యమైన పనితీరు అందించడం ఆపిల్ వాచ్ ఎస్ఈ ప్రత్యేకత. దీనిలోని ప్రకాశవంతమైన డిస్ ప్లేతో నోటిఫికేషన్లను చక్కగా చూడవచ్చు. అన్ని పనులను ట్రాక్ చేసుకోవచ్చు. ఫిట్ నెస్ తో పాటు గుండె స్పందన తదితర ఆరోగ్య విషయాలను చెక్ చేసుకోవచ్చు. జీపీఎస్ 40 ఎంఎం వెర్షన్ తో కూడిన బేస్ మోడల్ వాచ్ రూ.24,900 ధరకు అందుబాటులో ఉంది.

**సామ్సంగ్ గెలాక్సీ వాచ్ అల్ట్రా**

ప్రముఖ బ్రాండ్ సామ్సంగ్ నుంచి విడుదలైన గెలాక్సీ వాచ్ అల్ట్రా ఆధునిక ఫీచర్లతో ఆకట్టుకుంటోంది. దీనిలో 1.5 అంగుళాల సూపర్ అమోలెడ్ డిస్ ప్లే, 2 జీబీ ర్యామ్, టైటానియం కేస్, నీలమణి క్రిస్టల్ గ్లాస్, ఐపీ 68 వాటర్ రెసిస్టెంట్, లేటెస్ట్ హెల్త్ ట్రాకింగ్ తదితర ఫీచర్లు ఉన్నాయి. డ్యూయల్ ఫ్రీక్వెన్సీ జీపీఎస్ తో అత్యవసర సైరన్ ను కూడా మోగిస్తుంది. ఈ వాచ్ అసలు ధర రూ.50,999 కాగా.. ప్రస్తుతం ఆన్ లైన్ లో రూ.34,900 కంటే తక్కువ ధరకు అందుబాటులో ఉంది.




**ఆపిల్ వాచ్ సిరీస్ 10**

సమర్థవంతంగా పనిచేసే స్మార్ట్ వాచ్ లలో ఆపిల్ వాచ్ సిరీస్ 10 ముందుంటుంది. దీనిలో ఆల్వేస్ %-% ఆన్ రెటీనా డిస్ ప్లేలో విజువల్ ను ఏ కోణం నుంచి అయినా వీక్షించొచ్చు. ఎస్10 ఎస్ఐపీ ద్వారా పనితీరు వేగవంతంగా ఉంటుంది. గుండె వేగం, ఈసీజీ, రక్త ఆక్సిజన్ స్థాయిలను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. అల్యూమినియం కేసు, స్పోర్ట్ బ్యాండ్ తో కూడిన ఈ వాచ్ బేస్ వేరియంట్ మన దేశంలో రూ.46,900 నుంచి ప్రారంభమవుతుంది.

గార్మిన్ ఇన్స్టింక్ట్ 3

సాహస యాత్రలు, పర్యటనలు చేసే వారికి ఎంతో ఉపయోగపడే గార్మిన్ ఇన్స్టింక్ట్ 3 వాచ్ లో అనేక ప్రత్యేకతలున్నాయి. 1.2 అంగుళాల అమోలెడ్ డిస్ ప్లే, థర్మల్, షాక్, నీటి నిరోధకత, కచ్చితమైన ట్రాకింగ్ కోసం మల్టీ బ్రాండ్ జీపీఎస్, రెడ్ లైడ్ మోడ్ తో అంతర్నిర్మిత ఎల్ఈడీ ఫ్లాష్ లైట్ బాగున్నాయి. గుండె స్పందన రేటు, నిద్ర, పల్స్, ఒత్తిడిని ట్రాకింగ్ చేసుకోవచ్చు. స్మార్ట్ నోటిఫికేషన్లు, స్పోర్ట్స్ యాప్ లు అదనపు ప్రత్యేకత. దీని బేస్ వేరియంట్ మన దేశంలో రూ.52,990కి అందుబాటులో ఉంది.

**రెడ్ మీ వాచ్ 5 యాక్టివ్**

అత్యంత తక్కువ ధరలో బెస్ట్ వాచ్ కొనుగోలు చేయాలనుకునే వారికి రెడ్ మీ వాచ్ 5 యాక్టివ్ మంచి ఎంపిక. దీని ధర కేవలం రూ.2499 మాత్రమే. ఆకట్టుకునే ఫీచర్లు, స్టైలిష్ మెటల్ బాడీతో ఆకట్టుకుంటోంది. దీనిలో 2 అంగుళాల హెచ్ డీ ఎల్సీడీ డిస్ ప్లే ఏర్పాటు చేశారు. ఇది డ్యూయల్ మైక్ నాయిస్ క్యాన్సిలేషన్ తో బ్లూటూత్ కాలింగ్ కు మద్దతు ఇస్తుంది. అలాగే గుండె స్పందన రేటు, ఎస్పీవో2, ఒత్తిడి, నిద్రను పర్యవేక్షించుకోవచ్చు. 140కి పైగా వర్కౌంట్ మోడ్ లు, 5 ఏటీఎం నీటి నిరోధకత, 18 రోజుల బ్యాటరీ లైఫ్ బాగున్నాయి.

## కొత్త ఫోన్‌తో దుమ్మురేపుతున్న సామ్‌సంగ్..
# ఫీచర్స్ తెలిస్తే షాకవుతారంతే..!

సామ్ సంగ్ కంపెనీ ఇటీవల దాని ఎఫ్ సిరీస్ లైనప్‌లో స్లిమ్ డిజైన్‌తో వచ్చే గెలాక్సీ ఎఫ్-56 5జీ ఫోన్‌ను లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ స్మార్ట్ ఫోన్ కేవలం 7.2 ఎంఎం మందంతో ఉంటుంది. ఎల్‌పీడీడీఆర్ 5 ఎక్స్ ర్యామ్‌తో ఎక్సినోస్ 1480 ప్రాసెసర్ ద్వారా ఆధారంగా ఎఫ్-56 5జీ సున్నితమైన మల్టీ టాస్కింగ్, లాగ్-ఫ్రీ గేమింగ్, శక్తి సామర్థ్యాన్ని హామీ ఇస్తుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. ఈ స్మార్ట్ ఫోన్ ముందు, వెనుక రెండు గ్లాసులు గొరిల్లా విక్టస్ ప్లస్ రక్షణతో ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా సొగసైన ఫారమ్ ఫ్యాక్టర్‌తో పాటు అధిక మన్నికను అందిస్తుంది.

సామ్‌సంగ్ గెలాక్సీ ఎఫ్-56 5జీ ఫోన్ 6.7 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ సూపర్ ఎమోఎల్‌ఈడీ డిస్‌ప్లేతో ఆకట్టుకుంటుంది. 120 హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్‌తో 1200 నిట్స్ బ్రైట్‌నెస్‌కు మద్దతు ఇస్తుంది. గెలాక్సీ ఎఫ్56లో ఓఐఎస్, 12 ఎంపీ హెచ్‌డీఆర్ ఫ్రంట్ కెమెరాతో 50 ఎంపీ ప్రధాన కెమెరా ఉంది. అందువల్ల పోర్ట్రెయిట్ 2.0, బిగ్ పిక్సెల్ టెక్, ఏఐ ఐఎస్‌పీ వంటి ఫోటోగ్రఫీ ఫీచర్‌లతో ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా వీడియో రికార్డింగ్ విషయానికి వస్తే 4 కె 30 ఎఫ్‌పీఎస్ హెచ్‌డీఆర్ సాయంతో రికార్డు చేసుకోవచ్చు. సామ్‌సంగ్ ఆబ్జెక్ట్ ఎరేజర్, ఎడిట్ సజెషన్స్ వంటి ఏఐ-ఆధారిత ఎడిటింగ్ సాధనాలు యూజర్లు అమితంగా ఆకట్టుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. సిక్స్ జనరేషన్ ఆండ్రాయిడ్ అప్‌గ్రేడ్‌లతో పాటు ఎఫ్-56 కోసం ఆరు సంవత్సరాల సెక్యూరిటీ అప్‌డేట్స్ ఇస్తామని సామ్‌సంగ్ కంపెనీ ప్రకటించింది.



సామ్‌సంగ్ ఎఫ్-56 స్మార్ట్ ఫోన్ వన్ యూఐ7తో వస్తుంది. అందువల్ల గూగుల్ జెమినీ సపోర్ట్‌తో పాటు నౌ బార్ సాయంతో త్వరిత అప్‌డేట్స్ పొందుతుంది. ఈ స్మార్ట్ ఫోన్ ద్వారా సామ్ సంగ్ వ్యాలెట్ పేలో అందుబాటులో ఉన్నా ట్యాప్ అండ్ పేకు కూడా సపోర్ట్ చేస్తుంది. సామ్‌సంగ్ ఎఫ్-56 ద్వారా 45 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో కూడిన 5,000 ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తుంది. అలాగే ఈ స్మార్ట్ ఫోన్ రెండు కాన్ఫిగరేషన్‌లలో లభిస్తుంది. 8 జీబీ ం 128 జీబీ వేరియంట్‌తో వచ్చే ఫోన్ ధర రూ.25,999గా ఉంటే 8 జీబీ ం 256 జీబీ రూ.28,999గా ఉంది. అలాగే ఈ రెండు ఫోన్లను కొనుగోలు చేస్తే రూ.2000 తక్షణ బ్యాంక్ డిస్కౌంట్‌ను పొందవచ్చు. సామ్‌సంగ్ గెలాక్సీ ఎఫ్-56 5 జీ స్మార్ట్ ఫోన్ రెండు రంగుల్లో అంటే గ్రీన్‌తో పాటు వైలెట్ కలర్స్‌లో అందుబాటులో ఉంది.



శుభోదయం

సంపాదకీయం

# దృఢనిశ్చయం

## (విశ్లేషణ)

ప్రధాని నరేంద్ర మోదీ ఎలాంటి శషభిషలూ లేకుండా కుండబద్దలు కొట్టారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ వాణిజ్యం అంటే కుదరదని, ఉగ్రవాదానికి ఊతమిస్తూ నీళ్లు కావాలంటే చెల్లదని, ఉగ్రవాదానికి అండదండలందిస్తూ చర్చలంటే అంగీకరించబోమని, అణు బెదిరింపులు తమను భయపెట్టలేవని మోదీ పంపిన సందేశంతోనైనా పాకిస్తాన్ ఇకపై బుద్ధెరిగి ప్రవర్తించాలి.జాతినుద్దేశించి సోమవారం ఆయన చేసిన ప్రసంగం ఆద్యంతమూ కశ్మీర్ విషయంలో పాక్ తీరుతెన్నులపై భారత్ వైఖరిలో వచ్చిన మార్పునకు అద్దం పట్టింది. ఒక కొత్త క్రమం బయల్దేరిందన్న సంకేతాన్నిచ్చింది. ఇకపై ఉగ్రవాదులనూ, వారికి సాయం చేసే ప్రభుత్వాన్నీ వేర్వేరుగా పరిగణించబోమని ఆయన ప్రకటించటం ఒక్క పాకిస్తాన్ మాత్రమే కాదు...ప్రపంచ దేశాలన్నీ గమనించాల్సిన అత్యంత కీలక అంశం. కాల్పుల విరమణ తాత్కాలిక దశేనని, ఉగ్రవాదం శిరసెత్తినప్పుడల్లా 'ఆపరే షన్ సిందూర్' కొనసాగుతూనే వుంటుందని మోదీ చెప్పటం గమనార్హం. ఉగ్రవాదం విషయంలో అమెరికా నిర్లిప్తంగా ఉంటున్నది. 2001లో తమ దేశంలో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు 'ఉగ్ర వాదంపై యుద్ధం' పేరిట ప్రపంచంలో ఎక్కడున్నా ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తామని ప్రక టించిన అమెరికా... కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్తాన్‌ను ఎప్పటికప్పుడు వెనకేసు కొస్తోంది. మొన్నటికి మొన్న పాక్‌కు ఐఎంఎఫ్ అప్పు పుట్టడంలో యథోచితంగా సహకరించింది. దాని చీకటి వ్యవహారాలు తెలియనట్టే ప్రవర్తిస్తూ ఎప్పటికప్పుడు నిధులూ, ఆయుధాలూ ఉదారంగా అందిస్తోంది. ఈ నేపథ్యంలోనే 'ఆపరేషన్ సిందూర్' కొనసాగుతుందని మోదీ ప్రకటించాల్సి వచ్చింది. దారుణ ఉదంతాలు జరిగినప్పుడల్లా ఏదో కారణం చూపి పాకిస్తాన్‌ను గట్టెక్కి స్తున్న దేశాలు ఇకముందు దీన్ని గమనించుకోక తప్పదు. ఎంతటి క్లిష్టసమయాల్లోనైనా పట్టువిడుపులు ప్రదర్శించటంలోనే పరిణతి వ్యక్తమవుతుంది. 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్తాన్‌లోని ఉగ్రమూకల స్థావరాలను ధ్వంసం చేయటంలోనూ, అక్కడి సైన్యం ప్రతిఘటనను తిప్పికొట్టడంలోనూ తెగువనూ, సాహసాన్నీ చూపిన భారత్... లక్ష్యసాధన పూర్తికాగానే కాల్పుల విరమణకు కూడా సిద్ధపడి తన పరిణతిని తెలియజెప్పింది. కానీ విఫల రాజ్యం అనే పేరును సార్థకం చేసుకుంటూ కాల్పుల విరమణకు ఒప్పుకున్నట్టే ఒప్పుకుని ఆ వెంటనే ఉల్లంఘించి పాక్ తన నైజాన్ని చాటుకుంది. ఆ దేశంలో రాజకీయ నాయకత్వానికీ, సైన్యానికీ ఎప్పుడూ సరైన సంబంధాలు ఉండవన్నది ప్రపంచానికి తెలిసిన సత్యం. కానీ సైనిక దళాలు సైతం ముఠాలుగా చీలివున్నాయని, వాటిపై ఎవరికీ అదుపులేదని తాజా పరిణామాలు నిరూపించాయి. ఈ నిజాన్ని గ్రహించకుండా, పాకిస్తాన్‌కు చీవాట్లు పెట్టకుండా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అణు యుద్ధాన్ని నివారించామని స్వోత్కర్షకు పోవటం... భారత్, పాక్‌లను ఒకే గాటన కట్టడం ఆశ్చర్య కరం. పాకిస్తాన్ చర్యల పర్యవసానం తమ వరకూ రానేరాదన్న భ్రమేదో ఆయనకున్నట్టుంది. కానీ ఉగ్రవాదాన్ని దుంపనాశనం చేయకపోతే అది ఏ దేశాన్నీ విడవకుండా మింగేస్తుందని ట్రంప్ గ్రహించటం అవసరం. ఉగ్రముఠాలను ప్రోత్సహించి ఊచకోతలను సాగిస్తున్న దేశాన్ని ఎవరైనా ఎలా ఉపేక్షించగలరు? దాని దగ్గర అణ్వాయుధాలున్నాయనీ, అది ముప్పు కలిగిస్తుందనీ... కనుక నోర్మూసుకు పడివుండాలనీ ట్రంప్ చెప్పదల్చుకున్నారా? వాణిజ్యాన్ని ఆపేస్తానని బెదిరించటంవల్ల రెండు దేశాలూ దారికొచ్చి కాల్పుల విరమణకు ఒప్పుకున్నాయని ఆయన అనటం కూడా అత్యంత అభ్యంతరకరమైంది. ఇలాంటి తర్కంతో ప్రోత్సహిస్తున్నదెవరినో గమనించుకుంటున్నారా? తాను ప్రపంచ దేశాలతో అధిక సుంకాల పేరిట యుద్ధం సాగిస్తున్నారు. గాజాలో ఇజ్రాయెల్‌ను నియంత్రించటం లేదు. అక్కడి మారణకాండను ఆపటం లేదు. మరి భారత్-పాక్ విషయంలో ఇంత ఆత్రుత దేనికో? ఎవరూ కోరకుండానే కశ్మీర్ సమస్యలో వేలెడతానని ఆయన తనకు తానుగా ఎలా చెప్పుకుంటారు? 2019లో సైతం ట్రంప్ ఇవే తరహా మాటలు మాట్లాడారు. ఆ తర్వాత జ్ఞానో దయమై ఆ సమస్యను రెండు దేశాలూ చర్చించి పరిష్కరించుకుంటాయని స్వరం మార్చారు. మళ్లీ ఇప్పుడేమైంది? తాజా ఘర్షణలకు మూలం ఎక్కడున్నదో ఆయన గ్రహించలేకపోయారని ట్రంప్ మాటలు గమనిస్తే తెలుస్తుంది. పహల్గామ్‌లో 26మంది పర్యాటకుల్ని పొట్టనబెట్టుకున్న ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'ని ప్రారంభించింది. పాక్‌లోని 24చోట్ల ఉగ్రముఠాల స్థావ రాలను ధ్వంసం చేసింది. వందమంది ఉగ్రవాదుల్ని మట్టుబెట్టింది. కశ్మీర్‌లో ఉగ్రవాదులు చేసిన దాడికిది ప్రతీకారమే తప్ప కశ్మీర్ సమస్య పరిష్కారాన్ని ఉద్దేశించి మొదలెట్టిన దాడులు కాదు. అమెరికాకు చిత్తశుద్ధి ఉంటే ఉగ్రవాదులకు ప్రోత్సాహం అందించినంతకాలమూ తమ వైపుగా ఎలాంటి సాయమూ అందబోదని పాకిస్తాన్‌కు చెప్పాలి. ఆ దేశంతో సంబంధ బాంధవ్యాలు కొన సాగించే దేశాలపై కూడా ఆంక్షలుంటాయని ప్రకటించాలి. కానీ అందుకు విరుద్ధంగా ఆ దేశం కారణంగా నష్టపోతున్న భారత్‌నూ, దాన్నీ ఒకే గాటన కట్టడం ఎలాంటి సందేశం పంపుతుంది? ఇరు దేశాల మధ్యా చర్చలంటూ ఉంటే అది కేవలం పాక్ ఆక్రమిత కశ్మీర్‌పైనా, ఉగ్రవాదుల అప్పగింతపైనా మాత్రమే ఉంటాయని తన సందేశంలో మోదీ చెప్పటం ప్రశంసించదగ్గది. అమెరికా పోకడలు గమనిస్తే వర్తమాన ప్రపంచంలో ఎలాంటి న్యాయం అమలవుతున్నదో స్పష్టంగానే అర్థమవుతుంది. దశాబ్దాలుగా చీకాకు పెడుతున్న ఉగ్రవాద సమస్యపై మోదీ దృఢ నిశ్చయాన్ని ప్రకటించటం ఈ తరహా న్యాయాన్ని ప్రశ్నించటమే!

# ఎంత దాచిన దాగవు కదా..! ఒక్కొక్కటిగా బయటపడుతున్న పాక్ ఓటమి ఆధారాలు..!



భారతదేశం చేతిలో ఓడిపోయిన తర్వాత, పాకిస్తాన్ తన వైఫల్యాన్ని, ఓటమిని ప్రపంచానికి దాచిపెట్టడానికి ప్రయత్నిస్తోంది. షాబాజ్ ప్రభుత్వ నాయకులు, అధికారులు భారతదేశంపై ఈ యుద్ధంలో మనమే గెలిచామని నిరూపించడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే కళ్లకు కనిపిస్తున్న సాక్ష్యాలు, భారతీయ సైన్యం చేసిన విధ్వంస చిత్రాలు, ఆధారాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. తాజాగా షాబాజ్ సర్కార్‌కు చెందిన ఇద్దరు అగ్ర వ్యక్తులు దీనిని ధృవీకరించారు. పాకిస్తాన్ పంజాబ్ ప్రావిన్స్ ముఖ్యమంత్రి, నవాజ్ షరీఫ్ కుమార్తె, మరియం నవాజ్, ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ భారతదేశం ప్రతీకార దాడులలో గాయపడిన సైనికులను పరామర్శించారు. ఇందుకు సంబంధించిన చిత్రాలను ఇద్దరు నాయకులు విడుదల చేశారు. దీంతో భారతదేశం పాకిస్తాన్‌లోని అనేక సైనిక స్థావరాలను విజయవంతంగా లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడైంది. ఆపరేషన్ సిందూర్‌లో గాయపడిన పాకిస్తాన్ ఆర్మీ సైనికులను అసిమ్ మునీర్ పరామర్శించారు. ఎల్‌వోసీ ఆర్టిలరీ కాల్పుల్లో, వివిధ వైమానిక స్థావరాలపై దాడుల్లో మరణించిన పాకిస్తాన్ ఆర్మీ సైనికుల పేర్లను ఆయన ఎందుకు వెల్లడించడం లేదు? ఎల్‌ఓసీ వద్ద 50ం సైనికులు, వైమానిక దాడులలో 35-40 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయినట్లు భావిస్తున్నారు. ఇందుకు సంబంధించి ప్రపంచ వ్యాప్తంగా చర్చ నడుస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా ఆపరేషన్ సిందూర్‌లో గాయపడిన పాకిస్తాన్ ఆర్మీ సైనికులను పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఆసుపత్రిలో కలిశారు. ఆ తరువాత అతను చికిత్స పొందుతున్న సైనికులను కలుస్తున్నట్లు చిత్రాలలో స్పష్టంగా కనిపించింది.ఆ తరువాత, ఎల్‌ఓసిపై ఫిరంగి కాల్పులు మరియు వివిధ వైమానిక స్థావరాలపై దాడుల సమయంలో మరణించిన పాకిస్తాన్ ఆర్మీ సైనికుల పేర్లను ఆయన ఎందుకు వెల్లడించడం లేదు అనే ప్రశ్న తలెత్తుతుంది. నివేదికల ప్రకారం, నియంత్రణ రేఖ వద్ద 50 మందికి పైగా సైనికులు మరణించారు. వైమానిక దాడుల్లో 35-40 మంది సైనికులు మరణించారు. కానీ పాకిస్తాన్ ఈ వాస్తవాన్ని పదే పదే దాచిపెడుతోంది.పాకిస్తాన్ పంజాబ్ ప్రావిన్స్ ముఖ్యమంత్రి మరియం నవాజ్ సోమవారం(మే 12) లాహోర్‌లోని కంబైన్డ్ మిలిటరీ హాస్పిటల్ (%జవీఎ%) ను సందర్శించి, భారతదేశంతో సైనిక ఘర్షణలో గాయపడిన పాకిస్తాన్ ఆర్మీ అధికారులు, సైనికుల ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ ఘర్షణలో మరణించిన, గాయపడిన సైనికుల సంఖ్య గురించి పాకిస్తాన్ ప్రభుత్వం ఇంకా ఎటువంటి సమాచారం ఇవ్వలేదు.ఒక వీడియోలో, మరియం నవాజ్ సర్జికల్ వార్డులో చికిత్స పొందుతున్న అనేక మంది పాకిస్తాన్ ఆర్మీ అధికారులు, సైనికులను వారి ఆరోగ్యం గురించి అడుగుతున్నట్లు కనిపిస్తుంది. ఆ తరువాత భారతదేశం చేసిన ప్రతీకార దాడుల్లో పాకిస్తాన్ భారీ నష్టాలను చవిచూసిందని స్పష్టమవుతోంది.

# అసిఫ్ మునీర్ క్షమాపణ చెప్పకపోతే, కరాచీ సముద్రం గర్భంలో కలిసిపోయేది!



పహల్గామ్ దాడి తర్వాత, పాకిస్తాన్‌పై చర్యకు భారత్ సన్నాహాలు ప్రారంభించింది. భారతదేశంలోని త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. ఈ క్రమంలోనే భారత నావికాదళం పాకిస్తాన్‌ను సముద్రంలో చుట్టుముట్టింది. ఈ కారణంగా, పాకిస్తాన్ యుద్ధనౌకలు ఓడరేవుల చుట్టూ ఉండిపోయాయి. సముద్రం నుండి భారతదేశంపై దాడి చేయడానికి ఒక్క ప్రయత్నం కూడా జరగలేదు. బ్రహ్మోస్ అమర్చిన యుద్ధనౌకలు, యుద్ధ జెట్లతో కూడిన విమాన వాహక నౌకలు పాకిస్తాన్‌లో భారీ విధ్వంసం సృష్టించేందుకు సన్నద్ధమయ్యాయి. భారతదేశం సముద్రంలో సంసిద్ధతను, శక్తివంతమైన యుద్ధనౌక మోహరింపును చూసి పాకిస్తాన్ భయపడింది. పాకిస్తాన్ సరిహద్దుకు చాలా దగ్గరగా యుద్ధనౌకలు చేరుకున్నాయి. అవి కరాచీపై క్షిపణుల వర్షం కురిపించేందుకు సిద్ధం అయ్యాయి. పాకిస్తాన్ సరిహద్దు దగ్గర భారత యుద్ధనౌకలు, జలాంతర్గాములు దాడి చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. పాకిస్తాన్ నావికాదళం మొత్తం లక్ష్యంగా ఉంది. భారత నావికాదళం వేలు ట్రిగ్గర్ మీద ఉంది. ఆయువుపట్టు లాంటి కరాచీని టార్గెట్ చేయడంతో పాక్ గజగజ వణికిపోయింది. అయితే అనుకోని కమాండ్ నావికా దళాన్ని కంట్రోల్ చేసింది. కాల్పుల విరమణతో కాస్త వెనుకకు తగ్గాయి భారత నావి దళాలు. లేదంటే 1971 నాటి రోజులు గుర్తు చేస్తూ భారీ విధ్వంసాన్ని సృష్టించి ఉండేవని అంటున్నారు నిపుణులు. ఏప్రిల్ 23 నుండి నావికాదళ కదలిక ప్రారంభమైంది. భారత నావికాదళం పశ్చిమ కమాండ్ పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా అరేబియా సముద్రంలో తన మోహరింపును పెంచింది. కొన్ని రోజుల్లోనే, భారతదేశ విమాన వాహక నౌక పాకిస్తాన్ సరిహద్దుకు చేరుకుంది. దీనితో పాటు, భారత యుద్ధనౌకలు, జలాంతర్గాములను కూడా పాకిస్తాన్ సమీపంలో మోహరించారు. నేవీ వాటికి దగ్గరగా చేరుకునేలోపే పేలుళ్ల ప్రతిధ్వని పాకిస్తాన్‌కు చేరుకోవడం ప్రారంభించింది. ఉగ్రవాద దాడి జరిగిన 96 గంటల్లోనే, అరేబియా సముద్రంలో బహుళ ఆయుధ పరీక్షల ద్వారా యుద్ధ వ్యూహాన్ని పరీక్షించింది. నావికాదళం తన మారణాయుధాలను పరీక్షించింది.యు దాడికి నావికాదళం పూర్తిగా సిద్ధంగా ఉందని నిర్ధారించుకుంది. అన్ని యుద్ధనౌకలలో ప్రాణాంతక క్షిపణులు అమర్చి ఉన్నాయి. సముద్రం లోపల జలాంతర్గాములను కూడా మోహరించారు. కాబట్టి అవసరమైతే, అది కరాచీ నగరాన్ని నామరూపాలు లేకుండా ఖచ్చితమైన దాడికి సన్నద్ధమైంది. ఆపరేషన్ సింధూర్ ప్రణాళిక చాలా రహస్యంగా జరుగుతోంది. పాకిస్తాన్‌లో ఎప్పుడైనా విధ్వంసం సంభవించే అవకాశం ఉన్న స్థితిని సాధించాలని నావికాదళానికి ఆదేశాలు అందాయి. దీంతో పాటు, పాకిస్తాన్ నావికాదళం కూడా 24 గంటలూ పర్యవేక్షించడం ప్రారంభించింది. నావికాదళం సంసిద్ధత పాకిస్తాన్ నావికాదళం వెన్నులో వణుకు పుట్టించింది. దీంతో పాకిస్తాన్ నావికాదళం దాని స్థావరాలకే పరిమితమైంది. సముద్రం నుండి భారతదేశంపై దాడి చేయడానికి ఒక్క ప్రయత్నం కూడా జరగలేదు. ఐఎన్ఎస్ విక్రాంత్ విమాన వాహక నౌకను పాకిస్తాన్ దగ్గరగా పంపించారు. దానిపై మిగ్-29కె యుద్ధ విమానాలు మోహరించాయి. విమాన వాహక నౌకలో 2 స్క్వాడ్రన్ల %ఖు%-31 హెలికాప్టర్లు, 64 బరాక్ క్షిపణులు మోహరించాయి. అంతే కాకుండా, క్లాస్ డిస్ట్రాయర్ యుద్ధనౌకలను కూడా పాకిస్తాన్ దగ్గరగా పంపారు. వీటిలో 32 బరాక్-8 క్షిపణులు, 16 బ్రహ్మోస్ క్షిపణులు మోహరించాయి. ఇక, భారతదేశానికి చెందిన INS తల్వార్ యుద్ధనౌక కూడా పాకిస్తాన్ సమీపంలో మోహరించింది. 1971 డిసెంబర్ 4న భారత నావికాదళం కరాచీలోని నావికా ప్రధాన కార్యాలయంపై దాడి చేసింది. ఈ యుద్ధంలో, మొదటిసారిగా, నౌకా విధ్వంసక క్షిపణితో దాడి జరిగింది. పాకిస్తాన్ కు చెందిన మూడు నౌకలను నావికాదళం ధ్వంసం చేసింది. మందుగుండు సామగ్రి సరఫరా నౌకలతో సహా అనేక నౌకలు ధ్వంసమయ్యాయి. ఈ సమయంలో, పాకిస్తాన్ చమురు ట్యాంకర్లు కూడా ధ్వంసమయ్యాయి. కరాచీ చమురు డిపోలో చెలరేగిన మంటలను ఏడు రోజుల పాటు ఆర్పలేకపోయారు. పాకిస్తాన్ బహుశా ఈ చరిత్ర పాఠాన్ని గుర్తుంచుకుని ఉంటుంది. పాకిస్తాన్ దుష్ప్రవర్తన ఒకటి సముద్రం నుండి బ్రహ్మోస్ క్షిపణుల వర్షానికి దారితీసి ఉండవచ్చు. యుద్ధనౌక నుండి ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణిని ఆపడం పాకిస్తాన్ కు సాధ్యం కాలేదు. ప్రతి బ్రహ్మోస్ పాకిస్తాన్ కు ప్రాణాంతకంగా మారింది. పాకిస్తాన్ ఓడరేవు, చమురు గిడ్డంగి రెండూ నాశనమై ఉండేవి. అయితే, నేవీ దాడి అవసరం లేదు. పాకిస్తాన్ సైన్యం ఇప్పటికే భారతదేశానికి లొంగిపోయి కాల్పుల విరమణ కోసం వేడుకోవడం ప్రారంభించింది. ఒక్కరోజు అలస్యం జరిగినా కరాచి నగరంలో ఆరేబియా సముద్రంలో కలిసిపోయి ఉండేదంటున్నారు నిపుణులు.

# అణుబాంబుల పేరుతో ఎవరు బెదిరించలేరు: ప్రధాని మోదీ



భారతదేశం %-% పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల మధ్య ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొదటిసారిగా దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని అన్నారు. పాకిస్తాన్‌ను హెచ్చరించడానికే కాకుండా, ఉగ్రవాదంపై భారతదేశం జీరో టాలరెన్స్ పాలసీని ప్రకటించడానికే ప్రధాని మోదీ ఈ ప్రకటన చేశారు. అణుబాంబుల పేరుతో ఎవరు కూడా బెదిరించలేరని, అలాంటి వారికి తగిన గుణపాఠం చెబుతామని అన్నారు.భారతదేశం ఎటువంటి అణ్వస్త్ర బెదిరింపులను సహించదు. భారతదేశం తన సొంత షరతులపై తగిన సమాధానం ఇస్తుంది. అణు బెదిరింపు ముసుగులో అభివృద్ధి చెందుతున్న ఉగ్రవాద స్థావరాలపై భారతదేశం ఖచ్చితమైన, నిర్ణయాత్మక దాడిని ప్రారంభిస్తుందని ప్రధానమంత్రి అన్నారు. భారతదేశం తన పౌరుల గుర్తింపు, భద్రతతో ముఖ్యంగా మహిళలతో ఆడుకునే వారికి తగిన సమాధానం ఇవ్వడానికి ఇప్పుడు కూడా వెనుకాడదని మోదీ స్పష్టం చేశారు. దేశాన్ని కుదిపేసిన పహల్గామ్ దాడి తర్వాత ప్రధాని మోదీ ప్రసంగించడం ఇదే తొలిసారి. ఆపరేషన్ సింధూర్ కేవలం ఒక సైనిక చర్య కాదని, న్యాయం వాగ్దానాన్ని నెరవేర్చడానికి ఒక చారిత్రాత్మక అడుగు అని ఆయన అభివర్ణించారు. ఇది




కేవలం ప్రతీకార దాడి మాత్రమే కాదని, ఉగ్రవాదంపై కొత్త వ్యూహాత్మక ఆలోచన, నిర్ణయాత్మక చర్యకు నిదర్శనమని ప్రధాని మోదీ అన్నారు. ఆపరేషన్ సింధూర్ భారతదేశం బలం, సున్నితత్వం, సంకల్పానికి ప్రతీక అని అన్నారు. దీనిని భారతదేశపు కుమార్తెల గౌరవం కోసం జరిగిన నిర్ణయాత్మక యుద్ధంగా మోదీ అభివర్ణించారు. మన ధైర్య సైనికులు అపారమైన ధైర్యాన్ని ప్రదర్శించారని కూడా ఆయన అన్నారు. ధైర్యాన్ని దేశంలోని ప్రతి తల్లి, సోదరి, కుమార్తెకు అంకితం చేస్తున్నాను అని ప్రధాని మోదీ అన్నారు. ఆయన ప్రకటన పాకిస్తాన్ కు ప్రత్యక్ష సందేశం మాత్రమే కాదు, ఉగ్రవాదంపై భారతదేశం మారుతున్న విధానాన్ని కూడా సూచిస్తుంది. మోదీ పాకిస్తాన్‌ను స్పష్టమైన మాటలలో హెచ్చరించారు. పాక్ బతకాలంటే ఉగ్రవాద నిర్మాణాన్ని నాశనం చేయాలి. లేకపోతే పాకిస్తాన్ ఇతరులకు వ్యాపింపజేస్తున్న విషంలో మునిగిపోతుంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషించేవారికి, ఉగ్రవాదాన్ని అమలు చేసేవారిని భారత్ సహించదన్నారు. అణు బ్లాక్‌మెయిలింగ్ లేదా యుద్ధ బెదిరింపులు ఇకపై భారతదేశాన్ని భయపెట్టవు. దాడి జరిగితే, ప్రతిస్పందన ఉంటుంది.. అది కూడా రెట్టింపు స్థాయిలో తమ చర్యలు ఉంటాయన్నారు.

## సీఎం రేవంత్‌ను కలిసిన నూతన ఆర్టీఐ కమిషనర్లు



**హైదరాబాద్, :** తెలంగాణ ప్రభుత్వం నలుగురు సమాచార కమిషనర్లను నియమించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కొత్తగా నియమితులైన కమిషనర్లు జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆర్టీఐ నూతన కమిషనర్లుగా నియమితులైన పీవీ శ్రీనివాస రావు గారు, మొహిసినా పర్వీన్ గారు, దేశాల భూపాల్ గారు, బోరెడ్డి అయోధ్యా రెడ్డి గారు ముఖ్యమంత్రిని కలిశారు. సీఎం రేవంత్ రెడ్డిని కుటుంబ సమేతంగా నూతన సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, బోరెడ్డి అయోధ్యరెడ్డి, దేశాల భూపాల్, మొహిసినా పర్వీన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. కాగా, గత కొన్నేళ్లుగా ఆర్టీఐ కమిషనర్ పదవులు ఖాళీగా ఉండటంతో, పౌరులకు సమయానికి సమాచారం లభించడంలో జాప్యం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నూతనంగా నియామకాలు చేపట్టడం పౌర హక్కుల పరిరక్షణలో కీలక ముందడుగు పడింది. ప్రస్తుతం నియమితులైన కమిషనర్లు వేర్వేరు రంగాల్లో అనుభవం కలిగి ఉన్నవారు. వారి అనుభవం సమాచార హక్కు అమలులో నాణ్యతను మెరుగు పరచడానికి తోడ్పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## అండమాన్ నికోబార్ తీరాన్ని తాకిన నైరుతి రుతుపవనాలు..




**న్యూఢిల్లీ,:** దేశానికి అత్యధికంగా వర్షపాతానిచ్చే నైరుతి రుతుపవనాలు మరింత చురుగ్గా ముందుకు కదులుతున్నాయి. మంగళవారం మధ్యాహ్నం నాటికి అవి దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, దక్షిణ బంగాళాఖాతాన్ని తాకినట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవనాల ఆగమనంతో గత రెండు రోజులుగా నికోబార్ దీవుల్లో భారీ వర్షాలు పడుతున్నాయని పేర్కొంది. కాగా, రానున్న మూడు, నాలుగు రోజుల్లో అండమాన్ నికోబార్ దీవులతో పాటు దక్షిణ అరేబియా సముద్రం, బంగాళాఖాతం మధ్య వరకు విస్తరించడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఐఎండీ చెప్పుకొచ్చింది. మే 27వ తేదీ నాటికి ఈ రుతుపవనాలు కేరళను తాకే ఛాన్స్ ఉందని ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. కాగా, సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికి రుతుపవనాలు అండమాన్ ను తాకుతాయి. కానీ, ఈ సారి మాత్రం అంతకంటే ముందుగానే వచ్చేందుకు అవకాశాలు కనబడుతున్నాయి. అలా, జరిగితే 2009 తర్వాత అంచనాల కంటే ముందే రుతుపవనాలు రావడం మళ్లీ ఇప్పుడే. అప్పుడు, మే 23వ తేదీనే నైరుతి రుతుపవనాలు కేరళను తాకగా.. ఈ సారి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉందని ఐఎండీ పేర్కొనింది. ఇక, జూన్ 12వ తేదీ వరకు తెలంగాణను నైరుతి రుతుపవనాలు తాకనున్నాయి. తెలంగాణలో ఈ సారి సాధారణం కంటే అధిక వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో మరో వారం రోజుల్లో అధిక ఉష్ణోగ్రతల ప్రభావం ముగియనుంది అని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది.

## జమ్ముకశ్మీర్‌లో 6 రోజుల తర్వాత విమాన సేవలు పునఃప్రారంభం





**న్యూఢిల్లీ,:** ఆపరేషన్ సింధూర్ తదనంతర యుద్ధం లాంటి పరిస్థితి కారణంగా నిలిపివేయబడిన తర్వాత శ్రీనగర్ విమానాశ్రయంలో పౌర విమాన కార్యకలాపాలు తిరిగి ప్రారంభమయ్యాయి. జాతీయ రహదారి మూసివేయబడిన తరువాత చిక్కుకుపోయిన ప్రయాణికులకు ఈ చర్య పెద్ద ఉపశమనం కలిగించింది. సైనిక చర్యను నిలిపివేయాలని భారతదేశం మరియు పాకిస్తాన్ ఒక అవగాహనకు వచ్చిన మూడు రోజుల తరువాత, సరిహద్దు వెంబడి పరిస్థితి చాలావరకు ప్రశాంతంగా ఉంది, సోమవారం రాత్రి కొన్ని డ్రోన్ వీక్షణలు తప్ప. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం ఒక బలమైన, దృఢమైన ప్రసంగంలో, ఆపరేషన్ సిందూర్ పొరుగున ఉన్న పాకిస్తాన్‌తో సంబంధాలలో "కొత్త సాధారణ స్థితి"ని నెలకొల్పిందని పేర్కొన్నారు. "రక్తం, నీరు కలిసి ప్రవహించలేవు" అని ఆయన పునరుద్ఘాటించారు. ఏదైనా నిర్దిష్ట రెచ్చగొట్టే చర్యలు లేదా కార్యకలాపాలు జరిగితే బలమైన ప్రతిస్పందన గురించి పాకిస్థాన్‌ను హెచ్చరించారు. విస్తృతంగా అంతరాయం కలిగించిన విమాన కార్యకలాపాలు తిరిగి ప్రారంభమయ్యాయి. అయితే, కొన్ని విమానాలు మరియు విమానాశ్రయాలు పనిచేయడం లేదు.

## తిరుమలలో తగ్గిన రద్దీ..
## సిఫార్సు లేఖల దర్శనాలపై టీటీడీ కీలక నిర్ణయం



**అమరావతి,:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనానికి అనునిత్యం ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు.. ఇక, సెలవు రోజుల్లో ఆ సంఖ్య మరింత భారీగా ఉంటుంది.. వేసవి సెలవుల నేపథ్యంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని.. సామాన్య భక్తులకు ఇబ్బంది లేకుండా.. సిఫార్సు లేఖలపై శ్రీవారి బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ).. అయితే, తిరుమలలో భక్తుల రద్దీ సాదారణంగానే ఉంది.. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల రద్దీ తగ్గిన నేపథ్యంలో టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది.. శ్రీవారి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలను తిరిగి స్వీకరించాలని నిర్ణయించింది టీటీడీ.. మే 15వ తేదీ నుంచి.. అంటే ఎల్లుండి నుంచి సిఫార్సు లేఖలపై బ్రేక్ దర్శనాలు కేటాయింపు పునః ప్రారంభించనున్నట్లు టీటీడీ పేర్కొంది.. దీనిపై సాయంత్రం అధికారికంగా ప్రకటన విడుదల చేయనుంది తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)..

## పార్టీ మార్పుపై హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, :** పార్టీ మార్పుపై వచ్చే ఫేక్ ప్రచారాన్ని నమ్మొద్దని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో వచ్చిన వార్తలపై డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేటీఆర్ నాయకత్వంపై అనేక సార్లు నా అభిప్రాయాన్ని చెప్పానని, మాపార్టీలో ఎలాంటి పంచాయితీ లేదని స్పష్టం చేశారు. తాను పార్టీ మారుతానని జరుగుతోన్న చిల్లర ప్రచారాన్ని బంద్ చేయాలని ఆయన సూచించారు. కేటీఆర్ కు బీఆర్ఎస్ నాయకత్వ భాధ్యలు అప్పగిస్తే స్వాగతిస్తానని, క్రమశిక్షణ గల కార్యకర్తగా కేసీఆర్ ఆదేశాలను తూచా తప్పక పాటిస్తానని క్లారిటీ ఇచ్చారు.

# 'అణు'మాత్రం బెదరం!.. దాయాదికి ప్రధాని మోదీ హెచ్చరిక

### ఉగ్ర భూతంపై ఆపరేషన్ సిందూర్
### ఇకపై మన దేశ అధికారిక విధానమిదే
### పాకిస్తాన్ దుశ్చర్యలన్నింటికీ ఇలాగే బదులిస్తాం



న్యూఢిల్లీ: "ఉగ్రవాద చర్యలకు ఇకపై ఆపరేషన్ సిందూర్‌తోనే బదులిస్తాం. ఇదే భారత ప్రభుత్వ నీతి. ఇదే మన నూతన విధానం" అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. "దాయాది అణు బెదిరింపులకు దిగితే సహించే ప్రసక్తే లేదు. అంతేకాదు, ఉగ్రవాదాన్నీ, దానికి వెన్నుదన్నుగా నిలుస్తూ వస్తున్న పాక్ ప్రభుత్వాన్నీ ఇకనుంచి వేర్వేరుగా చూడబోం. పాక్ చర్యలన్నింటినీ ఇకపై 'సిందూర్' గీటురాయితోనే పరిశీలిస్తాం. మనపై ఎలాంటి దుశ్చర్యకు పాల్పడ్డా 'సిందూర్' తరహాలో ఆ దేశంపై నిర్ణాయక రీతిలో దాడులు చేస్తాం. జన్మలో మర్చిపోలేని రీతిలో గుణపాఠం నేర్పుతాం" అని కుండబద్దలు కొట్టారు. పాక్ 'అణు' ఆటలు మనముందు సాగవని ఆ దేశ సైనిక స్థావరాలపై జరిపిన దాడులతో ప్రపంచానికి ఇప్పటికే నిరూపించామన్నారు. "కశ్మీర్ మంచుకొండల నుంచి రాజస్తాన్ ఎడారుల దాకా పాక్ దాడులన్నింటినీ తిప్పికొట్టాం. కేవలం మన సరిహద్దులపై దాడికి ప్రయత్నించినందుకే దాయాది ఆయువుపట్లను తూట్లు చేశాం. అది గొప్పగా చెప్పుకునే వైమానిక స్థావరాలన్నింటినీ పూర్తిగా నేలమట్టం చేసి కాళ్లబేరానికి తీసుకొచ్చాం. భారత్‌తో యుద్ధానికి దిగిన ప్రతిసారీ పాక్‌ను మట్టి కరిపించాం" అని గుర్తు చేశారు. ఆ విజయ పరంపరలో ఆపరేషన్ సిందూర్‌ను కలికితురాయిగా అభివర్ణించారు. పాక్ ప్రభుత్వం, సైన్యం కలసికట్టుగా దశాబ్దాలుగా పెంచి పోషిస్తున్న ఉగ్రవాద భూతం చివరికి ఆ దేశాన్నే కబళిస్తుందని మోదీ హెచ్చరించారు. "ఆ దేశం మనుగడ సాగించాలంటే ఉగ్రవాదాన్ని దాని గడ్డపై నుంచి కూకటివేళ్లతో పెకిలించాల్సిందే. దానికి మరో మార్గం లేదు" అంటూ హితవు పలికారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ప్రధాని తొలిసారిగా సోమవారం రాత్రి జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. పాక్‌పై మన సైనిక విజయాన్ని దేశంలోని ప్రతి తల్లికి, సోదరికి, కూతురికి అంకితం చేస్తున్నట్టు ప్రకటించారు. ప్రసంగంలోని ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే...

### సిందూర్... దేశ భావనకు ప్రతిరూపం

"సిందూరం కేవలం పేరు కాదు. సరైన న్యాయానికి అఖండ ప్రతిజ్ఞ. కోట్లాది భారతీయుల భావనలకు ప్రతిరూపం. ఉగ్రవాదం తాలూకు వికృత రూపమే పహల్గాం దాడి! అమాయక పర్యాటకులపై ఉగ్రవాదుల పాశవిక దాడి నన్నెంతగానో కలచివేసింది. భార్యాపిల్లల కళ్లముందే ఒక్కొక్కరిని కాల్చి పొట్టన పెట్టుకున్న వికృతత్వాన్ని ప్రపంచ దేశాలన్నీ తీవ్రంగా ఖండించాయి. అందుకు ప్రతీకారం కోసం దేశమంతా ఒక్కటైంది. ఉగ్రవాదులను మట్టిలో కలిపేందుకు సైన్యానికి ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. వారు కలలో కూడా ఊహించని విధంగా పాక్, పీఓకేలోని బహావల్‌పూర్, మురిద్కే తదితర ఉగ్రవాద కేంద్రాలు, శిక్షణ శిబిరాలపై మన సైన్యం విరుచుకుపడి నేలమట్టం చేసింది. అవన్నీ నిజానికి ప్రపంచ ఉగ్రవాద యూనివర్సిటీలు. అమెరికాపై 9/11, లండన్ మెట్రో తదితర దాడులన్నింటికీ అక్కడినుంచే పథకరచన జరిగింది. అలాంటి కేంద్రాలతో పాటు ఉగ్రవాదుల స్థైర్యాన్ని కూడా మన ధ్వంసం చేసింది. దశాబ్దాలుగా పాక్ గడ్డపై బాహాటంగా రొమ్ములు విరుచుకుని సంచరిస్తున్న 100 మందికి పైగా అత్యంత కరడుగట్టిన ఉగ్రవాదులను హతమార్చింది. మన మహిళల నుదుటి సిందూరం తుడిపేస్తే ఏమవుతుందో ప్రతి ఉగ్ర ముఠాకూ తెలిసొచ్చేలా చేశాం. ఉగ్రతండాలనే సమూలంగా తుడిచిపెట్టేశాం.

### కాల్పులకు కేవలం విరామమే

ఉగ్ర కేంద్రాలపై మన దాడితో పాక్ బిక్కచచ్చిపోయింది. మన దాడుల్లో హతమైన ఉగ్రవాదులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిపింది. వాటిలో పాక్ సైనిక ఉన్నతాధికారులు బాహాటంగా పాల్గొన్నారు. పాక్ ప్రభుత్వ ప్రోత్సాహంతో ఉగ్రవాదులు చెలరేగిపోతున్నారనేందుకు ఇది తిరుగులేని రుజువు. తన గడ్డ మీది ఉగ్ర శిబిరాలు తుడిచిపెట్టుకుపోయాయనే నిరాశతో పాక్ దుస్సాహసానికి దిగింది. ఉగ్ర పోరులో మనతో కలిసి రావాల్సింది పోయి మనపైనే దాడులకు తెగబడింది. విచక్షణ కోల్పోయి మన సైనిక స్థావరాలతో పాటు విద్యా సంస్థలు, ప్రార్థనాలయాలు, ఇళ్లను కూడా లక్ష్యం చేసుకుంది. కానీ ఆ ప్రయత్నంలో ఘోరంగా విఫలమైంది. పాక్ డ్రోన్లు, క్షిపణులను మన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ఎక్కడివక్కడ నేలకూల్చింది. మనం అంతటితో ఆగలేదు. వాళ్లు సరిహద్దులపై దాడి చేస్తే నేరుగా పాక్ గుండెకాయకే గురిపెట్టాం. ప్రధాన నగరాల్లోని వాళ్ల కీలక సైనిక, వైమానిక స్థావరాలన్నింటినీ నేలమట్టం చేశాం. పాక్ సైన్యానికి ఊహించలేనంత నష్టం మిగిల్చాం. ఆ క్రమంలో మన బలగాలు అంతులేని సామర్థ్యాన్ని, సంయమనాన్ని ఏకకాలంలో అద్భుత రీతిలో ప్రదర్శించాయి. మన దేశీయ ఆయుధ వ్యవస్థ తాలూకు పాటవాన్ని పూర్తిస్థాయిలో రుచిచూపాయి. దాంతో బెంబేలెత్తిపోయి దాయాది కాళ్లబేరానికొచ్చింది. ఎలాగోలా పరువు కాపాడుకునే ప్రయత్నాలకు దిగింది. కాపాడండంటూ ప్రపంచ దేశాలను వేడుకుంది. మే 10న మన పాక్ డీజీఎంఓ మన డీజీఎంఓకు కాల్ చేశారు. "ఇకపై మా గడ్డపై ఎలాంటి ఉగ్రవాద కార్యకలాపాలూ, సైనిక దుస్సాహసాలూ జరగబోవు" అని స్పష్టంగా హామీ ఇచ్చారు. అప్పటికే పాక్ గుండెలపై పుట్టుకొచ్చిన ఉగ్ర తండాలన్నింటినీ మనం నేలమట్టం చేయడమే గాక దాని పీచమణచాం. కనుక వారి అభ్యర్థనపై ఆలోచించాం. అయినా కాల్పులకు కేవలం విరామం మాత్రమే ఇచ్చాం. ఎలాంటి కవ్వింపులకు దిగినా పాక్‌కు మరోసారి బుద్ధి చెప్పేందుకు మన సైన్యం, వైమానిక, నావికా దళాలు, బీఎస్ఎఫ్ సర్వ సన్నద్ధంగా ఉన్నాయి.

### ఐక్యతే మన శక్తి

ఉగ్రవాదాన్ని ఇకముందు ఏమాత్రమూ సహించేది లేదు. మన ఐక్యతే దానికి మరణశాసనం. అదే మన అతిపెద్ద శక్తి. ఇది యుద్ధాల యుగం కాదు. నిజమే. కానీ ఉగ్రవాద యుగం కూడా కాదని ప్రపంచమంతా ఒక్కతాటిపైకి వచ్చి స్పష్టమైన సందేశమివ్వాలి. 21వ శతాబ్దపు అధునాతన యుద్ధ రీతులతో ఉగ్రవాదాన్ని తుదముట్టించాల్సిన సమయం ఆసన్నమైంది. అప్పుడే మెరుగైన సమాజానికి బాటలు పరిచిన వాళ్లమవుతాం."

### పీఓకేను అప్పగించాల్సిందే
### ఏ చర్చలైనా ఆ అంశంపైనే

ఉగ్రవాదంపై భారత వైఖరి సుస్పష్టమని మోదీ చెప్పారు. "ఉగ్రవాదం, వాణిజ్యం, చర్చలు ఏకకాలంలో కొనసాగలేవు. నీళ్లు, రక్తం కలసికట్టుగా పారడం జరగని పని" అని స్పష్టం చేశారు. తద్వారా ఉగ్రవాదానికి పాక్ పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేసేదాకా ఆ దేశంపై ఆర్థిక, వాణిజ్య ఆంక్షలు, సింధూ జలాల ఒప్పందం నిలిపివేత తదితర చర్యలు కొనసాగుతాయని చెప్పకనే చెప్పారు. "ఉగ్రవాదాన్ని ఆపాల్సిందే. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్‌కు అప్పగించి తీరాల్సిందే. పాక్‌తో ఏ చర్చలైనా కేవలం ఈ రెండు అంశాలపైనే జరుగుతాయి. పాక్‌తో పాటు ప్రపంచ దేశాలకు కూడా ఈ విషయం స్పష్టం చేస్తున్నా" అంటూ ప్రధాని కుండబద్దలు కొట్టారు.

### శక్తితోనే శాంతి

"నేను బుద్ధపూర్ణిమ. ప్రపంచానికి బుద్ధుడు చూపిన శాంతిమార్గం కూడా శక్తి గుండానే సాగుతుంది" అని మోదీ స్పష్టం చేశారు. 'ప్రతి భారతీయుడూ శాంతియుతంగా జీవించాలి. వికసిత భారత స్వప్నం సాకారం కావాలి. అందుకు భారత్ శక్తిమంతమైన దేశంగా మారడం తప్పనిసరి. ఆ శక్తిని అవసరమైనప్పుడు ప్రదర్శించి చూపాలి. గత కొద్ది రోజులుగా మనం చేసింది సరిగ్గా అదే. ఆ యజ్ఞంలో భాగస్వాములైన సైనిక బలగాలకు, నిఘా వర్గాలకు, శాస్త్రవేత్తలకు అందరికీ ప్రతి భారతీయుని తరఫునా నా సెల్యూట్.

# ఇకనైనా పాక్ కళ్లు తెరిచేనా?



పహల్గాంలో భారత మహిళల సిందూరాన్ని నేలరాల్చిన పాక్ ముష్కరుల స్థావరాలపై భారత సైనిక, వైమానిక, రక్షణ దళాలు క్షిపణులతో అగ్నివర్షం కురిపించాయి. ఉగ్రవాదంపై ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరిట జరిపిన మహోగ్ర దాడిలో పాకిస్థాన్‌గడ్డపై ఇష్టారాజ్యంగా నడుపుతున్న ఉగ్రవాద శిక్షణా స్థావరాలు సమూలంగా బూడిద కుప్పలుగా మారాయి. లక్ష్యాలను ఛేదించడం లో, శత్రుస్థావరాలను నేలమట్టం చేయడంలో మన సైనిక దళాల పాటవానికి 'సిందూర్' నిలువుటద్దం పడుతున్నది. ఒకేసారి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై ఇండియా గురిపెట్టి గట్టిగా చావుదెబ్బ కొట్టింది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పాక్ భూభాగం, ఆక్రమిత కశ్మీర్లోని అనేక ఉగ్రవాద శిబిరాలు ధ్వంసమైనట్టు వీడియో సహిత వార్తా కథనాలు వెలువడుతున్నాయి. రక్షణ నిబంధనల రీత్యా ఇంకా పూర్తి సమాచారం బయటికి రానప్పటికీ ఉగ్రవాద మూలాలను తుదముట్టించే లక్ష్యంతో ఇవి జరిగాయనేది అధికారిక సమాచారం. భారత రక్షణ దళాలు మొత్తం తొమ్మిది లక్ష్యాలను ఎంచుకోగా అందులో ఐదు పాక్ భూభాగంలో, మిగిలిన నాలుగు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్నాయి. ఉగ్రదాడులకు పథకాలు వేసే, ఆ దాడులను నిర్దేశించే ప్రదేశాలే లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించినట్టు రక్షణశాఖ వెల్లడించడం విశేషం. అక్కడి ప్రజలకు, ఆస్తులకు నష్టం జరగకుండా మన సైన్యం మానవత్వాన్ని చాటిచెప్పింది. మన లక్ష్యం ఉగ్రవాద మూకల రహస్య స్థావరాలను ధ్వంసం చేయడం. అందుకే భారత వైమానిక దళం ప్రధానంగా లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ సంస్థల స్థావరాలను లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించింది. మొత్తం 24 ప్రకంపనలు సంభవించినట్టు పాక్ అధికారికంగా వెల్లడించింది. అంతేకాకుండా తొలి వార్తల్లో 26 మంది మరణించినట్టు ప్రకటించింది. తమ వాళ్లు 14 మంది భారత్ దాడుల్లో మరణించినట్టు జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ ప్రకటించడం గమనార్హం. తన భూ భాగాన్ని భారత వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలకు సురక్షిత స్థావరంగా మార్చిన పాక్ స్పందన 'తేలుకుట్టిన దొంగల' తరహాలో ఉన్నది. ఆత్మరక్షణ కోసం స్పందించే హక్కుతనకున్నదని, తగిన సమయంలో దానిని ఉపయోగిస్తామని పాక్ ప్రభుత్వం చెప్పడం కేవలం మేకపోతు గాంభీర్యం తప్ప మరోటి కాదు. ఈ దాడుల విపత్తును ఒక రకంగా పాకిస్థాన్ తనంతట తానుగా కొనితెచ్చుకున్నదే. మతోన్మాద ఉగ్రమూకలను పెంచి పోషించి, భారత్‌పై పాక్ మొదలుపెట్టిన పరోక్ష యుద్ధం ఇప్పుడు తుది ఘట్టానికి చేరుకున్నది. ఇకనైనా తప్పు చేసినవారు శిక్ష అనుభవించక తప్పని సమయం వచ్చింది. భారత్ రక్తమోడుతుంటే రాక్షసానందం పొందిన పాక్ సైనిక నాయకత్వం పరిహారం చెల్లించుకునే రోజు రానే వచ్చింది. ఈ ఉగ్రవాదాన్ని పెంచి పోషించినందుకు పాక్ అంతర్జాతీయంగా ఏకాకి అయింది. పాకిస్థాన్ విజ్ఞప్తి మేరకు రెండు రోజుల కిందట జరిగిన ఐక్యరాజ్య భద్రతా మండలి సమావేశం కూడా పాకిస్తాన్‌ను ఘాటుగా చివాట్లు పెట్టింది. అందుకే ఈ విషయంలో ఎలాంటి తీర్మానం చేయకుండానే ముగిసింది. పైగా కశ్మీర్ సమస్యను లేవనెత్తేందుకు పాక్ జరిపిన ప్రయత్నాలు పేలవంగా తేలిపోవడమూ కూడా పొరుగు దేశ వైఫల్యాన్ని సూచిస్తున్నది. ఉగ్రవాదం అనే విషపు మొక్కను తన పెరడులో పెంచి పోషించిన పాకిస్తాన్ ప్రపంచం ముందు తలదించుకుని దోషిగా నిలబడింది. పహల్గాంలో అమానుషమైన రీతిలో అమాయకులను చంపిన దుర్మార్గులు పాక్‌లోని తమ సూత్రధారులతో ఎప్పటికప్పుడు రహస్య సంప్రదింపులు జరిపినట్టు రుజువులు కూడా దొరికాయని భారత విదేశాంగ శాఖ తాజాగా ధ్రువీకరించింది. భారత్ జరిపిన దాడులకు ఇంతకన్నా బలమైన హేతువు ఇంకేం కావాలి? ఇకనైనా పాక్ పశ్చాత్తాపం ప్రకటించి తన తప్పులు సరిదిద్దుకోవాలి లేదా ఫలితాలు మరింత దారుణంగా ఉంటాయి.

# ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందం ఖరారు



జెనీవా: ఎడాపెడా టారిఫ్‌లు విధించుకుంటూ వాణిజ్యయుద్ధాన్ని మొదలెట్టిన అమెరికా, చైనా ఎట్టకేలకు శాంతించాయి. పరస్పర వాణిజ్య ప్రయోజనాలే పరమావధిగా సమష్టిగా సంధికి ఆమోదముద్ర వేశాయి. ఇందులోభాగంగా సోమవారం స్విట్జర్లాండ్‌లోని జెనీవా నగర వేదికగా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకుని టారిఫ్ రణానికి ముగింపు పలికినట్లు సంయుక్త ప్రకటనలో వెల్లడించాయి. చైనా ఉత్పత్తులపై 145 శాతం టారిఫ్ విధిస్తామని ట్రంప్ సర్కార్, అందుకు దీటుగా అమెరికా ఉత్పత్తులపై 125 శాతం టారిఫ్ వసూలుచేస్తామని జిన్‌పింగ్ ప్రభుత్వం గతంలో ప్రకటించడం తెల్సిందే. సోమవారం కుదిరిన తాజా వాణిజ్య ఒప్పందంతో ఈ టారిఫ్‌లు భారీగా దిగిరానున్నాయి. ఒప్పందం మేరకు ఇకపై చైనా ఉత్పత్తులపై అమెరికా 30 శాతం టారిఫ్‌లు విధించనుంది. అమెరికా ఉత్పత్తులపై చైనా కేవలం 10 శాతం టారిఫ్‌లు విధించనుంది.

### తొలుత 3 నెలలపాటు అమలు

తొలుత 90 రోజులపాటు ఈ టారిఫ్‌లనే అమలుచేసి, సమీక్ష జరిపి అందుకు అనుగుణంగా తదుపరి నిర్ణయాలు తీసుకోనున్నారు. జెనీవాలో ఈ మేరకు అమెరికా, చైనా తరఫున అత్యున్నత స్థాయి అధికారులు మంతనాల జరిపి ట్రేడ్ డీల్‌ను ఖరారుచేశారు. ఐక్యరాజ్యసమితిలో స్విస్ రాయబారి అధికారిక నివాసంలో జరిగిన ఈ చర్చల్లో అమెరికా తరఫున అమెరికా ఆర్థిక శాఖ మంత్రి స్కాట్ బెసెంట్, వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి జేమ్సన్ గ్రీర్ పాల్గొన్నారు. ఆర్థిక, వాణిజ్యం సంబంధాలపై ఇకమీదటా ద్వైపాక్షిక చర్చలు కొనసాగుతాయని స్కాట్‌బెసెంట్ అన్నారు. " ఇరువైపులా పెరిగిన అత్యధిక టారిఫ్‌లతో వాణిజ్యం ఒక్కసారిగా స్తంభించిపోయింది. చైనాతో వాణిజ్యబంధం బలోపేతానికే కృషిచేస్తున్నాం. అందుకే పెంచిన టారిఫ్‌లను మళ్లీ తగ్గిస్తున్నాం. సమతుల వాణిజ్యం కోరుకుంటున్నాం. ఈ తరహా వాణిజ్యాన్ని సాకారాంచేస్తాం" అని బెసెంట్ వ్యాఖ్యానించారు. తర్వాత చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదలచేసింది. " ఇరువైపులా 91 శాతం టారిఫ్ తగ్గించుకున్నాం. మేం మరో 90 రోజులకోసం మరో 24 శాతం తగ్గించాం. దీంతో అమెరికాపై మా టారిఫ్ 10 శాతానికి దిగొచ్చింది. ఏప్రిల్ రెండో తేదీన అమెరికా టారిఫ్‌లు పెంచాక మేం తీసుకున్న ప్రతీకార నిర్ణయాలనూ ఉపసంహరించుకుంటున్నాం" అని చైనా ఆ ప్రకటనలో పేర్కొంది. అయితే 90 రోజులపాటు ఈ రేట్లనే కొనసాగించి తర్వాత సమీక్ష జరపనున్నారు. దీనిపై కొందరు అంతర్జాతీయ ఆర్థికవేత్తలు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. " ఇది తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం లాంటిదే. 90 రోజుల తర్వాత ఏం యమ్స్ వ్యాజరుగుతుందో చూద్దాం" అని క్యాపిటల్ ఎకనమిక్స్‌లో చీఫ్ ఆసియా ఎకానమిస్ట్ మార్క్ విలిఖ్యానించారు. " 90 రోజుల తర్వాత ఏం జరుగుతుందనే ఇక్కడ అసలు ప్రశ్న" అని చైనాలో యురోపియన్ యూనియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు జేన్స్ ఎస్కిలెండ్ అన్నారు. సింథటిక్ డ్రగ్ అయిన ఫెంటానిల్‌ను తమ దేశంలోకి చైనా పోటెత్తిస్తోందంటూ ట్రంప్ సర్కార్ తొలుత టారిఫ్‌ల పెంపు జెండా ఎగరేయడం తెల్సిందే.

# 10 వ తరగతి ఫలితాలు వచ్చేశాయ్



న్యూఢిల్లీ : సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) పదవ తరగతి ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. మొదట 12వ తరగతి ఫలితాలు విడుదల చేసిన బోర్డ్ కొన్ని గంటల తర్వాత 10వ తరగతి ఫలితాలను విడుదల చేసింది. ఈ ఏడాది 10వ తరగతిలో మొత్తం ఉత్తీర్ణత శాతం 93.66గా ఉంది. గతేడాది ఉత్తీర్ణత శాతం 93.60తో పోలిస్తే ఇది 0.06శాతం పెరిగింది. బాలికలు 95శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం మీద 8.43 శాతం మంది విద్యార్థులు 90శాతం కన్నా ఎక్కువ స్కోర్ సాధించగా , 1.92 శాతం మంది 95శాతం కన్నా ఎక్కువ స్కోర్ సాధించారు. అధికారిక వెబ్‌సైట్ ప్రకారం.. సుమారు 5.96శాతం మంది విద్యార్థులు కంపార్ట్‌మెంట్‌లో ఉన్నారు. ప్రయాగ్‌రాజ్ ప్రాంతం 91.01 శాతం ఉత్తీర్ణత శాతంతో క్షీణతను ఎదుర్కొంది. గతేడాది 92.72శాతంతో 11వ స్థానంలో ఉండగా ఈ ఏడాది 15వ స్థానానికి పడిపోయింది. ఈ ఏడాది ఫిబ్రవరి 15 నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించిన పరీక్షలకు సుమారు 42 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. 10వ తరగతి పరీక్షలు మార్చి 18నుండి ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఫలితాల కోసం cbse.gov.in,cbseresults.nic.in,and results.cbse.nic.in.వెబ్‌సైట్‌లను సందర్శించాలి.

# సిజెఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీవిరమణ



న్యూఢిల్లీ : భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) జస్టిస్ సంజీవ్ ఖన్నా మంగళవారం పదవీ విరమణ చేశారు. తదుపరి సిజెఐ జస్టిస్ బి.ఆర్.గవాయికి బాధ్యతలు అప్పగించారు. జస్టిస్ బి.ఆర్.గవాయి బుధవారం భారతదేశ 52వ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సుప్రీంకోర్టులో మంగళవారం ఉదయం జరిగిన వీడ్కోలు సభలో ఆయన మాట్లాడారు. ప్రజల విశ్వాసాన్ని ఆదేశించలేమని, దానిని సంపాదించుకోవాలని, సుప్రీంకోర్టు ప్రజల విశ్వాసాన్ని చూరగొందని అన్నారు. ” నాకు మాటలు రావడం లేదు. చాలా జ్ఞాపకాలను నాతో పాటు తీసుకువెళ్తున్నాను. మీరు ఒకసారి న్యాయవాది అయిన తర్వాత ఎప్పటికీ న్యాయవాదిగానే ఉంటారు. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని ఆదేశించలేము. సంపాదించుకోవాలి. న్యాయవ్యవస్థ అనేది ధర్మాసనం, బార్‌లను సూచించే సాధారణ పదం. బార్ అంటే న్యాయాన్ని కాపాడే వ్యక్తి ” అని అన్నారు. సుప్రీంకోర్టుకు జడ్జీలు విభిన్న ప్రాంతాలు, నేపథ్యాల నుండి వస్తారని, ఈ వైవిధ్యం న్యాయపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడుతుందని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. జస్టిస్ బి.ఆర్.గవాయి తనకు మద్దతునిచ్చారని అన్నారు. ఆయన గొప్ప సిజెఐగా నిలుస్తారని, ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛను సంరక్షిస్తారని అన్నారు. పదవీవిరమణతో జస్టిస్ సంజీవ్ ఖన్నా 20 ఏళ్ల జడ్జి ప్రస్థానానికి ముగింపుపలికారు. ఆయన మొదటిసారి 2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు జడ్జీగా నియమితులయ్యారు. ఏడాది తర్వాత శాశ్వత జడ్జీగా పదోన్నతి పొందారు. 2019లో సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందిన ఆయన జడ్జీగా కొనసాగారు. గతేడాది నవంబర్‌లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. గత ఆరేళ్లలో సుప్రీంకోర్టులో కీలకమైన ఆర్టికల్ 370, వ్యభిచారం నేరంకాదు, ఎన్నికల బాండ్ల పథకం, ఇవిఎం -వివిప్యాట్‌ల లెక్కింపు కేసు వంటి పలు చారిత్రాత్మక తీర్పులలో భాగంగా ఉన్నారు.

# జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. ముగ్గురు ఉగ్రవాదులు మృతి



శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లోని షోపియాన్‌లో భద్రతా దళాలకు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు మరణించారు. ఆర్మీ, పారామిలటరీ దళాల భద్రతా సిబ్బంది సుమారు రెండుగంటలుగా ఉగ్రవాదులతో పోరాడారని భద్రతా దళాలు మంగళవారం ప్రకటించాయి. నిఘా వర్గాల సమాచారం మేరకు .. భద్రతాదళాలు కుల్గాం, షోపియాన్‌లో కూంబింగ్ నిర్వహించాయి. కాల్పులు మొదట కుల్గాంలో ప్రారంభమై, షోపియాన్‌లోని అటవీ ప్రాంతాలనికి చేరాయని భద్రతావర్గాలు పేర్కొన్నాయి. ఇది చాలా కీలకమైన సమయమని భద్రతా వర్గాలు తెలిపాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఉగ్రవాద దాడిని ఇప్పుడు యుద్ధ చర్యగా చూస్తామని, కఠిన చర్యలను ఎదుర్కోవాల్సి వుంటుందని హెచ్చరించాయి.ా

# మరోసారి బంగ్లాకు విముక్తి - భారత్‌కు మరో పని !

న్యూఢిల్లీ : బంగ్లాదేశ్‌కు భారత్ ఓ సారి విముక్తి వచ్చేలా చేసింది. పాకిస్తాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ గా ఏర్పడింది. అలా ఏర్పడటానికి భారత్ .. పాకిస్తాన్ పై ప్రత్యేకంగా యుద్ధం చేసి ఓడించాల్సి వచ్చింది. ఇప్పుడు భారత్ కు మరోసారి అలాంటి అవసరం వచ్చింది. బంగ్లాదేశ్ ఇప్పుడు నోబెల్ శాంతి బహుమతి పొందిన ఓ అశాంతి నాయకుడి చేతుల్లో ఉంది. ఆయన లేటు



వయసులో ప్రజల్ని రెచ్చగొట్టి.. ప్రజా ప్రభుత్వాన్ని తరిమేసి కుర్చీ ఎక్కి కూర్చున్నాడు. ఏ నోబెల్ శాంతి బహుమతి చేయని తప్పుల్ని చేస్తున్నాడు. ప్రభుత్వాన్ని అక్రమంగా స్వాధీనం చేసుకోవడమే కాకుండా.. ఇప్పుడు ప్రజా పార్టీలను నిషేధిస్తున్నాడు. షేక్ హసీనాకు చెందిన రాజకీయ పార్టీని నిషేధిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ప్రజాస్వామ్య దేశంలో అసలు ప్రజా ప్రభుత్వమే లేనప్పుడు ఇలా ఓ రాజకీయ పార్టీలను నిషేధించే అధికారం ఉంటుందా.. అవకాశమే ఉండదు. ఉగ్రవాద చట్టాలని చెప్పి.. మరొకటని చెప్పి పార్టీలను నిషేధిస్తున్నాడు. షేక్ హసీనాకు ఆదరణ తగ్గలేదు. ఆమె పార్టీ బలంగా ఉంది. అందుకే నిషేధం విధించారు. విద్యార్థుల్ని రెచ్చగొట్టి బంగ్లాదేశీ నేతగా మారిన యూనస్ ఇప్పుడుతన పదవిని కాపాడుకునేందుకు. చైనాకు సరెండర్ అయ్యారు. చైనా సాయంతో తమ దేశంలో అణచివేతలు కొనసాగించి.. పదవిని సుస్థిరం చేసుకోవాలనుకుంటున్నారు. ఇందు కోసం హసీనాను చంపేందుకు కూడా ఆయన వెనుకాడటం లేదు. అందుకే కేసుల మీద కేసులు పెట్టి.. హసీనాను తమకు అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చేందుకే కాదు.. పాకిస్తాన్ కు మద్దతుగా యుద్ధం చేస్తాం లాంటి ప్రకటనలు కూడా చేశారు. భారత్ పై తెర వెనుక ఏమైనా కుట్రలు చేశారేమో ఇంకా బయటకు రాలేదు. యూనస్ లాంటి వాళ్లను ఉపేక్షిస్తే భారత్ కు నష్టం జరుగుతుంది. బంగ్లాదేశ్ లో మళ్లీ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అంశంలో భారత్ చొరవ తీసుకోవాల్సిన అవసరం కనిపిస్తోంది.

# చూపింది శాంపిలే




## మరో యుద్ధమే వస్తే ఆ కథే వేరు
## పాక్‌కు సైన్యం తీవ్ర హెచ్చరికలు
## ఉగ్రవాదులకు దన్నుగా పాక్ సైన్యం
## మర్చిపోలేని గుణపాఠం నేర్పాం
## కరాచీ ఎయిర్‌బేస్‌నూ ధ్వంసం చేశాం
## కూల్చేసిన జెట్లలో పాక్ మిరాజ్ కూడా
## దేశీయ ఎయిర్ డిఫెన్స్ దుమ్మురేపింది
## వెల్లడించిన సైనిక ఆపరేషన్స్ డీజీలు

న్యూఢిల్లీ: దాయాదికి మన సైన్యం మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. “పాక్ ఇప్పుడు చవిచూసిన తీవ్ర సైనిక నష్టాలు కేవలం శాంపిల్ మాత్రమే. మరోసారి యుద్ధమంటూ వస్తే అది పూర్తి భిన్నంగా, వాళ్లు ఊహించలేనంత తీవ్రంగా ఉంటుంది” అని స్పష్టం చేసింది. డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎయిర్ ఆపరేషన్స్ (డీజీఏఓ) ఎయిర్ మార్షల్ ఏకే భారతి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ నావల్ ఆపరేషన్స్ (డీజీఎన్ఓ) వైస్ అడ్మిరల్ ఏఎన్ ప్రమోద్ సోమవారం మరోసారి మీడియాతో మాట్లాడారు. “మన సైనిక వ్యవస్థలు, స్థావరాలు నిరంతరం అప్రమత్తంగా, పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉన్నాయి. అవసరమైతే ఎలాంటి ఆపరేష్న క్షణాల్లో రంగంలోకి దిగిపోతాయి” అని ప్రకటించారు. “మనం పోరాడింది కేవలం ఉగ్రవాదులతో. కానీ వారికి దన్నుగా పాక్ సైన్యం రంగంలోకి దిగడం శోచనీయం. ఆ దేశాన్ని ఎవరు నియంత్రిస్తున్నారో చెప్పేందుకు ఇంతకంటే మరో ఉదాహరణ అక్కర్లేదు” అని డీజీఏఓ భారతి అన్నారు. మన వైమానిక దాడుల్లో కరాచీ సమీపంలోని మరో కీలక వైమానిక స్థావరం కూడా నేలమట్టమైందని ఆయన వెల్లడించారు. అయితే పాక్ తన అణ్వాయుధ, అణు కమాండ్ వ్యవస్థలను దాచి ఉంచినట్టు చెబుతున్న కిరానా హిల్స్‌పై తాము దాడులు చేయలేదని స్పష్టం చేశారు. దీనిపై సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు పుకార్లేనన్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా కూల్చేసిన అత్యాధునిక పాక్ యుద్ధ విమానాల్లో ఒక మిరాజ్ కూడా ఉందని చెప్పారు. అనంతరం దాని తాలూకు శకలాల ఫొటోలను సైన్యం ఎక్స్‌లో షేర్ చేసింది.

### ఆకాశ్.. హైలైట్

మనవి కాలపరీక్షకు తట్టుకుని నిలిచిన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలని డీజీఎంఓ రాజీవ్, డీజీఏఓ భారతి గుర్తు చేశారు. పాక్ దాడులను తిప్పికొట్టడంలో దేశీయంగా అభివృద్ధి చేసిన ఆకాశ్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ హైలైట్‌గా నిలిచిందంటూ కొనియాడారు. “నిరంతరాయంగా దూసుకొచ్చిన డ్రోన్లను ఆకాశ్, కాస్ వంటి దేశీయ రక్షణ వ్యవస్థలు అడ్డుకుని కూల్చేసిన తీరు మనకు గర్వకారణం. దశాబ్ద కాలంగా మన రక్షణ వ్యవస్థలు సాధించిన అద్భుత ప్రగతికి నిదర్శనం” అని చెప్పారు. పాక్‌కు అతి కీలకమైన రహీంయార్ ఖాన్ వైమానిక స్థావరంలో జరిగిన విధ్వంసం తాలూకు వీడియో, ఫొటోలను ఈ సందర్భంగా విడుదల చేశారు. రాజస్తాన్ సరిహద్దుకు సమీపంలోని ఈ స్థావరంలో ఎక్కడ చూసినా భారీ గోతులే దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా రన్‌వేపై అతి భారీ గొయ్యి ఏర్పడింది. దాన్ని పూర్తిగా పూడ్చి సరిచేసేదాకా అక్కడ ఎలాంటి వైమానిక కార్యకలాపాలూ జరిగే అవకాశం లేదు. ఇవన్నీ మన దాడుల తాలూకు కచ్చితత్వానికి తిరుగులేని నిదర్శనాలని డీజీఏఓ భారతి చెప్పారు.

### యోధుని నోట రాముని మాట

పాక్‌పై దాడులు తదితర వివరాలతో సీరియస్‌గా సాగుతున్న మీడియా భేటీలో డీజీఏఓ భారతి ఉన్నట్టుండి రామయణంలోని వారధి ఉదంతాన్ని ఉటంకించి ఆకట్టుకున్నారు. “లంకకు వెళ్లేందుకు దారివ్వాలని మర్యాదగా కోరితే సముద్రుడు మూడు రోజులైనా స్పందించలేదు. భయపెట్టనిదే పనికాదంటూ రాముడు ఆగ్రహంతో కోదండం ఎక్కుపెట్టగానే తక్షణం కాళ్లబేరానికి వచ్చాడు” అని చెప్పుకొచ్చారు. ఇందుకు సంబంధించి రామచరిత్ మానస్‌లోని ‘వినయ్ న మానత్ జలధి...’ పద్య పంక్తులను ఆశువుగా చెప్పి అలరించారు. “నేనేం చెప్పదలచిందీ అర్థమైందిగా! తెలివైనవాడికి కనుసైగ చాలు” అంటూ చమత్కరించడంతో అంతా నవ్వుల్లో మునిగిపోయారు. పాక్ నిరంతర కవ్వింపులు మనం గట్టిగా బదులివ్వక తప్పని పరిస్థితి కల్పించాయని ఆయన చెప్పుకొచ్చారు. ఆది, సోమవారాల్లో సైనిక డీజీల మీడియా బ్రీఫింగ్ సందర్భంగా కూడా రాయబార ఘట్టంలో కౌరవులకు కృష్ణుని హిత వచనాలు, హెచ్చరికలకు సంబంధించిన పద్యాలు, శివతాండవ స్తోత్రం తదితరాలను నేపథ్యంలో విన్పించడం విశేషం.

### ఎయిర్ డిఫెన్స్‌కు క్రికెట్‌పరంగా భాష్యం

మన వైమానిక స్థావరాలను, సైనిక కేంద్రాలను లక్ష్యం చేసుకోవడం అత్యంత కష్టమని డీజీఎంఓ రాజీవ్ స్పష్టం చేశారు. పాక్ దాడుల వేళ మన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ఎంత శత్రు దుర్భేద్యంగా నిలిచిందో క్రికెట్ పరిభాషలో వివరించి అలరించారు. “1970ల్లో జరిగిన ఓ యాషెస్ సిరీస్‌లో ఆస్ట్రేలియా పేస్ బౌలింగ్ ద్వయం జెఫ్ థామ్సన్, డెన్నిస్ లిల్లీ ఇంగ్లండ్‌కు వణుకు పుట్టించింది. అయితే జెఫ్, లేకపోతే లిల్లీ అన్నట్టుగా సిరీస్ పొడవునా ఇంగ్లండ్ బ్యాటింగ్ లైనప్‌ను కకావికలు చేశారు. ఎస్%-%400 మొదలుకుని ఆకాశ్, కాస్, ఏడీ గన్స్ దాకా పలు శ్రేణులతో కూడిన మన ఎయిర్ డిఫెన్స్ కూడా అంతే. వాటిలో ఏదో ఒక వ్యవస్థ పాక్ వైమానిక దాడులను దీటుగా అడ్డుకుని పూర్తిగా తిప్పికొట్టింది” అని చెప్పారు. సోమవారమే టెస్టుల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లీ తన అభిమాన క్రికెటర్ అని చెప్పారాయన.

# పాకిస్తాన్ ఇకపై బుద్ధెరిగి ప్రవర్తించాలి



ప్రధాని నరేంద్ర మోదీ ఎలాంటి శషభిషలూ లేకుండా కుండబద్దలు కొట్టారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ వాణిజ్యం అంటే కుదరదని, ఉగ్రవాదానికి ఊతమిస్తూ నీళ్లు కావాలంటే చెల్లదని, ఉగ్రవాదానికి అండదండలందిస్తూ చర్చలంటే అంగీకరించబోమని, అణు బెదిరింపులు తమను భయపెట్టలేవని మోదీ పంపిన సందేశంతోనైనా పాకిస్తాన్ ఇకపై బుద్ధెరిగి ప్రవర్తించాలి. జాతినుద్దేశించి సోమవారం ఆయన చేసిన ప్రసంగం ఆద్యంతమూ కశ్మీర్ విషయంలో పాక్ తీరుతెన్నులపై భారత్ వైఖరిలో వచ్చిన మార్పునకు అద్దం పట్టింది. ఒక కొత్త క్రమం బయల్దేరిందన్న సంకేతాన్నిచ్చింది. ఇకపై ఉగ్రవాదులనూ, వారికి సాయం చేసే ప్రభుత్వాన్నీ వేర్వేరుగా పరిగణించబోమని ఆయన ప్రకటించటం ఒక్క పాకిస్తాన్ మాత్రమే కాదు...ప్రపంచ దేశాలన్నీ గమనించాల్సిన అత్యంత కీలక అంశం. కాల్పుల విరమణ తాత్కాలిక దశేనని, ఉగ్రవాదం శిరసెత్తినప్పుడల్లా ‘ఆపరే షన్ సిందూర్’ కొనసాగుతూనే వుంటుందని మోదీ చెప్పటం గమనార్హం. ఉగ్రవాదం విషయంలో అమెరికా నిర్లిప్తంగా ఉంటున్నది. 2001లో తమ దేశంలో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు ‘ఉగ్ర వాదంపై యుద్ధం’ పేరిట ప్రపంచంలో ఎక్కడున్నా ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తామని ప్రక టించిన అమెరికా... కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్తాన్‌ను ఎప్పటికప్పుడు వెనకేసు కొస్తోంది. మొన్నటికి మొన్న పాక్‌కు ఐఎంఎఫ్ అప్పు పుట్టడంలో యథోచితంగా సహకరించింది. దాని చీకటి వ్యవహారాలు తెలియనట్టే ప్రవర్తిస్తూ ఎప్పటికప్పుడు నిధులూ, ఆయుధాలూ ఉదారంగా అందిస్తోంది. ఈ నేపథ్యంలోనే ‘ఆపరేషన్ సిందూర్’ కొనసాగుతుందని మోదీ ప్రకటించాల్సి వచ్చింది. దారుణ ఉదంతాలు జరిగినప్పుడల్లా ఏదో కారణం చూపి పాకిస్తాన్‌ను గట్టెక్కి స్తున్న దేశాలు ఇకముందు దీన్ని గమనించుకోక తప్పదు. ఎంతటి క్లిష్టసమయాల్లోనైనా పట్టువిడుపులు ప్రదర్శించటంలోనే పరిణతి వ్యక్తమవుతుంది. ‘ఆపరేషన్ సిందూర్’తో పాకిస్తాన్‌లోని ఉగ్రమూకల స్థావరాలను ధ్వంసం చేయటంలోనూ, అక్కడి సైన్యం ప్రతిఘటనను తిప్పికొట్టడంలోనూ తెగువనూ, సాహసాన్నీ చూపిన భారత్... లక్ష్యసాధన పూర్తికాగానే కాల్పుల విరమణకు కూడా సిద్ధపడి తన పరిణతిని తెలియజెప్పింది. కానీ విఫల రాజ్యం అనే పేరును సార్థకం చేసుకుంటూ కాల్పుల విరమణకు ఒప్పుకున్నట్టే ఒప్పుకుని ఆ వెంటనే ఉల్లంఘించి పాక్ తన నైజాన్ని చాటుకుంది. ఆ దేశంలో రాజకీయ నాయకత్వానికీ, సైన్యానికీ ఎప్పుడూ సరైన సంబంధాలు ఉండవన్నది ప్రపంచానికి తెలిసిన సత్యం. కానీ సైనిక దళాలు సైతం ముఠాలుగా చీలివున్నాయని, వాటిపై ఎవరికీ అదుపులేదని తాజా పరిణామాలు నిరూపించాయి. ఈ నిజాన్ని గ్రహించకుండా, పాకిస్తాన్‌కు చీవాట్లు పెట్టకుండా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అణు యుద్ధాన్ని నివారించామని స్వోత్కర్షకు పోవటం... భారత్, పాక్‌లను ఒకే గాటన కట్టడం ఆశ్చర్య కరం. పాకిస్తాన్ చర్యల పర్యవసానం తమ వరకూ రానేరాదన్న భ్రమేదో ఆయనకున్నట్టుంది. కానీ ఉగ్రవాదాన్ని దుంపనాశనం చేయకపోతే అది ఏ దేశాన్నీ విడవకుండా మింగేస్తుందని ట్రంప్ గ్రహించటం అవసరం. ఉగ్రముఠాలను ప్రోత్సహించి ఊచకోతలను సాగిస్తున్న దేశాన్ని ఎవరైనా ఎలా ఉపేక్షించగలరు? దాని దగ్గర అణ్వాయుధాలున్నాయనీ, అది ముప్పు కలిగిస్తుందనీ... కనుక నోర్మూసుకు పడివుండాలనీ ట్రంప్ చెప్పదల్చుకున్నారా? వాణిజ్యాన్ని ఆపేస్తానని బెదిరించటంవల్ల రెండు దేశాలూ దారికొచ్చి కాల్పుల విరమణకు ఒప్పుకున్నాయని ఆయన అనటం కూడా అత్యంత అభ్యంతరకరమైంది. ఇలాంటి తర్కంతో ప్రోత్సహిస్తున్నదెవరినో గమనించుకుంటున్నారా? తాను ప్రపంచ దేశాలతో అధిక సుంకాల పేరిట యుద్ధం సాగిస్తున్నారు. గాజాలో ఇజ్రాయెల్‌ను నియంత్రించటం లేదు. అక్కడి మారణకాండను ఆపటం లేదు. మరి భారత్-పాక్ విషయంలో ఇంత ఆత్రుత దేనికో? ఎవరూ కోరకుండానే కశ్మీర్ సమస్యలో వేలెడతానని ఆయన తనకు తానుగా ఎలా చెప్పుకుంటారు? 2019లో సైతం ట్రంప్ ఇవే తరహా మాటలు మాట్లాడారు. ఆ తర్వాత జ్ఞానో దయమై ఆ సమస్యను రెండు దేశాలూ చర్చించి పరిష్కరించుకుంటాయని స్వరం మార్చారు. మళ్లీ ఇప్పుడేమైంది? తాజా ఘర్షణలకు మూలం ఎక్కడున్నదో ఆయన గ్రహించలేకపోయారని ట్రంప్ మాటలు గమనిస్తే తెలుస్తుంది. పహల్గామ్‌లో 26మంది పర్యాటకుల్ని పొట్టనబెట్టుకున్న ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ‘ఆపరేషన్ సిందూర్’ని ప్రారంభించింది. పాక్‌లోని 24చోట్ల ఉగ్రముఠాల స్థావ రాలను ధ్వంసం చేసింది. వందమంది ఉగ్రవాదుల్ని మట్టుబెట్టింది. కశ్మీర్‌లో ఉగ్రవాదులు చేసిన దాడికిది ప్రతీకారమే తప్ప కశ్మీర్ సమస్య పరిష్కారాన్ని ఉద్దేశించి మొదలెట్టిన దాడులు కాదు. అమెరికాకు చిత్తశుద్ధి ఉంటే ఉగ్రవాదులకు ప్రోత్సాహం అందించినంతకాలమూ తమ వైపుగా ఎలాంటి సాయమూ అందబోదని పాకిస్తాన్‌కు చెప్పాలి. ఆ దేశంతో సంబంధ బాంధవ్యాలు కొన సాగించే దేశాలపై కూడా ఆంక్షలుంటాయని ప్రకటించాలి. కానీ అందుకు విరుద్ధంగా ఆ దేశం కారణంగా నష్టపోతున్న భారత్‌నూ, దాన్నీ ఒకే గాటన కట్టడం ఎలాంటి సందేశం పంపుతుంది? ఇరు దేశాల మధ్యా చర్చలంటూ ఉంటే అది కేవలం పాక్ ఆక్రమిత కశ్మీర్‌పైనా, ఉగ్రవాదుల అప్పగింతపైనా మాత్రమే ఉంటాయని తన సందేశంలో మోదీ చెప్పటం ప్రశంసించదగ్గది. అమెరికా పోకడలు గమనిస్తే వర్తమాన ప్రపంచంలో ఎలాంటి న్యాయం అమలవుతున్నదో స్పష్టంగానే అర్థమవుతుంది. దశాబ్దాలుగా చీకాకు పెడుతున్న ఉగ్రవాద సమస్యపై మోదీ దృఢ నిశ్చయాన్ని ప్రకటించటం ఈ తరహా న్యాయాన్ని ప్రశ్నించటమే!

# ప్రశ్నలు మిగిల్చిన విరమణ



భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య గత కొన్ని రోజులుగా సాగుతున్న ఘర్షణకు తెరపడింది. నా సారథ్యంలో లేదా మధ్యవర్తిత్వం(ట్రంప్ ఏదనుకుంటే అది..) లో రెండు దేశాలు కాల్పుల విరమణకు అంగీకారం తెలిపాయి అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా ప్రకటించుకున్నారు. దాన్ని ఇటు భారత్, అటు పాక్ ధృవీకరించాల్సి వచ్చింది. అమెరికా ‘పెద్దన్న’ పాత్ర సహజంగానే అనుమానాలకు తావిస్తోంది. భారత విదేశాంగ విధానాన్ని, కశ్మీర్ సమస్యను సైతం అమెరికా జోక్యం వేలెత్తిచూపుతోంది. ఇప్పటిదాకా ద్వైపాక్షిక సమస్య అనుకుంటున్న కశ్మీర్ సమస్య నేటి అమెరికా జోక్యంతో అంతర్జాతీయ సమస్యగా మారిందని భావించవచ్చా? పహల్గాం దుశ్చర్యకు పాల్పడిన టెర్రరిస్టులను పాక్ ప్రభుత్వం భారత్‌కు అప్పగిస్తుందా? ఈ మేరకు పాక్ లిఖిత పూర్వకంగా ఒప్పుకుందా? అమెరికా నిజంగానే మధ్యవర్తిత్వం వహించిందా లేదా ఆ దేశం ఆదేశించడం వల్లనే కాల్పుల విరమణకు భారత్ అంగీకరించిందా? అదే జరిగితే, అమెరికా సామ్రాజ్యవాదానికి భారత విదేశాంగ విధానం పూర్తిగా దాసోహమైనట్లే కదా? కాల్పుల విరమణ సంతోషకరమైన విషయమే అయినప్పటికీ, అమెరికా జోక్యం వల్ల ఈ ప్రశ్నలన్నీ ఉత్పన్నమయ్యాయి. ఈ కాల్పుల విరమణ ఎంతకాలం? పరిధులు ఎమిటి? అనేది ఇప్పటికైతే అస్పష్టమేనని చెప్పవచ్చు. పాకిస్థాన్ పాలకులను కాలనాగులా పెంచిపోషించింది అమెరికానే. ఆనాడు అమెరికా తయారు చేసిన ప్రతి ఆయుధమూ పాక్ అమ్ములపొదిలో అస్త్రమై ఉండింది. ఎప్పుడైనా అమెరికా ఒక మాట చెపితే, పాకిస్థాన్ తూ.చ.తప్పకుండా పాటిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకే అమెరికా ఆదేశించిన మరుక్షణమే పాక్ తలూపి, కాల్పుల విరమణకు ఆమోదం తెలిపింది. తాజా ఉదంతంతో భారత్ కూడా పాక్‌కు ఏమాత్రం తీసిపోకుండా, ‘పెద్దన్న’ కొరడా ఝుళిపించగానే తల ఆడించినట్టుంది. అలీన విధానంతో ప్రశంసలు పొందుతూ గొప్ప దేశంగా అలరారిన భారత ప్రతిష్టను బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమెరికా సామ్రాజ్యవాదానికి తాకట్టుపెట్టింది. తాజా కాల్పుల విరమణ క్రమంలో భారత వైఖరి, అమెరికా జోక్యంతో ఈ విషయం మరోసారి బట్టబయిలైంది. కశ్మీర్ సమస్య ద్వైపాక్షికమంటూ దశాబ్దాలుగా చెప్పుకుంటున్న భారత్ ఇప్పుడు అమెరికా ఆదేశంతో కాల్పుల విరమణకు ఎలా ఒప్పుకుంది? ఎందుకు ఒప్పుకుంది? కొత్తగా ట్రంప్ మాటల్లో తీయదనమేమైనా గోచరించిందా? ఏప్రిల్ 22వ తేదీన పహల్గామ్ టెర్రరిస్టులు దాడి చేసి 26 మంది పౌరులను విచక్షణారహితంగా కాల్చి చంపేశారు. ఈ నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ సైనిక చర్య చేపట్టి, ఉగ్రవాద స్థావరాలుగా అనుమానిస్తున్న కొన్ని ప్రాంతాలను ధ్వంసం చేసింది. ఉగ్రవాదులుగా పరిగణిస్తున్న వందమందిని హతమార్చామని బీరాలు పలుకుతుండే తప్ప అధికారిక ప్రకటనైతే రాలేదు. దీంతో పాకిస్థాన్ కొన్ని చర్యలకు ఉపక్రమించడం భారత్ ప్రతీకార చర్యలను తీవ్రతరం చేసింది. దీంతో సరిహద్దులో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఆపరేషన్ సిందూర్‌ను గొప్ప విజయంగా గోడీమీడియా అద్భుత కథనాలను వండి వార్చింది. వాస్తవాలు తెలిపిన మీడియాపై ప్రభుత్వం కన్నెర్ర చేసింది. ఏమైనా, ప్రస్తుతానికి యుద్ధం తప్పింది. పిఓకేని ఆక్రమించాలి, పాకిస్థాన్‌తో యుద్ధం చేయాలంటూ రెచ్చగొట్టిన నోళ్లు మూతబడ్డాయి. జరిగిన అఖిల పక్షం మీటింగ్‌కు యథాప్రకారం ప్రధాని దుమ్మా కొట్టారు. ప్రశ్నలకు ‘చక్రవర్తి’ అతీతుడు కదా. పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరపాలన్న డిమాండును ఈ ప్రభుత్వం ఖాతరు చేసేలా లేరు. కాని కీలక ప్రశ్నలు మిగిలే ఉన్నాయి. ఇరుగుపొరుగుతో ఘర్షణలు ఏదేశానికీ మంచిది కాదు. ఈ విషయంలో పాకిస్థాన్ పాలకులకు బుద్ధిలేకపోయినా మన పాలకులకైనా ఉండాలి కదా! మూడు వేల కి.మీ.లకు పైగా సరిహద్దు ఉన్న దేశంతో పైగా మతం ఆధారంగా ఉగ్రవాదుల్ని ప్రోత్సహిస్తున్న దేశంతో మరింత చాకచక్యంతో వ్యవహరిం చాలి. ఇంతకూ ఈ ప్రతీకార చర్యలో అసలు నిందితులు ఏమయ్యారు? ఇప్పటికీ సమాధానం లేదు. మనదేశ పౌరు లను ఊచకోత కోసిన దుర్మార్గులను భారత సైన్యం కడతేర్చిందా? ఎన్నికల వేళ ఆపరేషన్ సిందూర్ కేవలం ‘రక్తసిందూరమేనా?’. అసలు దుండగులను అప్పగిస్తామని పాక్ ఈ కాల్పుల విరమణ ఒప్పందంలో కనీసం హామీయిచ్చి ఉంటే దేశం సంతోషించేది. అదీ జరగలేదు. ఉగ్రవాద శిబిరాలను పరిపూర్ణంగా మట్టుబెట్టినా సంతోషించేవాళ్లం. అదీ జరగలేదు. కనీసం భారత్, పాక్ అధికారులు కలిసి కూర్చొని చర్చించి, కాల్పుల విరమణకు ‘సై’ అని చెప్పినా సంతోషించేవాళ్లం. అదీ జరగలేదు. అమెరికా జోక్యం చేసుకొని, రెండు దేశాలను బెదిరిస్తే తప్ప కాల్పుల విరమణ కొలిక్కిరాలేదు.